

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 159 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 06, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# బెదిరింపులు భయభ్రాంతులు






జర్నలిజంపై విషం కక్కుతున్న కసాయి గాళ్లు

బూతు కామెంట్స్ బూతు పురాణంతో రెచ్చిపోతున్నారు

మీ బతుక్కు ఒక్కరోజు జర్నలిజం చేసి చూడండి అప్పుడు తెలుస్తుంది

రాజకీయ నాయకుల చెంచా గాళ్లే చిల్లర వేషాలు వేస్తున్నారు

నిజం నిలకడగా బయటకు వస్తుంది

చిల్లర వెధవల చీకటి రాజకీయాలపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలి

నిజాయితీగా ప్రశ్నించేవాళ్లు దొరకడం అరుదు అలాంటి వాళ్ళను సమాజమే కాపాడుకోవాలి

బూతులు మీకే కాదు.... మేం తిట్టడం మొదలెడితే డిక్షనరీ లో కూడా పదాలు దొరకవు తస్మాత్ జాగ్రత్త

చెత్త వెధవ దమ్మంటే డిబేట్ కి రారా!

ఏ రాజకీయ నాయకుడైన నిజం మాట్లాడాలి

రాజకీయంపై అంత నిజాయితీ ఉంటే మా సీఎం రేవంత్ రెడ్డిలాగా పని చేసి చూపించండి

రాజకీయంలో అబద్ధాలు మాట్లాడే నాయకులే చెంచాగాల్లను ఉసిగొలుపుతారు


డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

సోషల్ మీడియాలో కసాయిగాళ్ళ కచరా బూతులకు హద్దులు లేకుండా పోతున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగంలో భాగంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఎంతో శ్రమించి కష్టపడి స్థిరాస్తులు అమ్ముకొని స్థాపించుకున్న జై భీమ్ సంస్థపై పనికిమాలిన వెధవలు పగబట్టుకొని..... పనిగట్టుకుని.... ఫేక్ ఐడీస్ క్రియేట్ చేసుకుని బూతుపదాలకు సంబంధించిన కామెంట్స్ ని పెడుతూ మనోవేదనకు గురి చేయిస్తుండడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా పరిగణలోనికి తీసుకోవాలని కోరారు.చిల్లర వెధవల చిల్లర కామెంట్స్ చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోస్టులపై కూడా చిల్లర కామెంట్స్ పెట్టే స్థాయికి వ్యవస్థ దిగజారింది అంటే సోషల్ మీడియా బూతు పురాణం

- మిగతా 2లో..






# రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి

రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు

సమరం కాదు..సంయమనం కావాలి

మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం

కలసి పని చేస్తేనే తెలంగాణ బలపడుతుంది

ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సిఎం రేవంత్

హైదరాబాద్,మే5(జై భీమ్ న్యూస్) :

ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే

- మిగతా 2లో..




# హైదరాబాద్ చేరుకుంటున్న సుందరీమణులు

ఘనంగా స్వాగతిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,మే5(జై భీమ్ న్యూస్):

మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. సోమవారం పోర్చుగల్, ఘనా, ఐర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు శంషాబాద్ చేరుకున్నారు. వీరికి పూర్తి సంప్రదాయ లాంఛనాలతో పర్యాటక శాఖ స్వాగతం పలికింది. స్వాగత సత్కారాలతో పాటు–, భద్రత, వసతికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. పోర్చుగల్ కు చెందిన మారియా అమెలియా ఆంటోనియో, ఘనా నుంచి జుట్టా అమా పోకుహా అడ్డో, ఐర్లాండ్ కు చెందిన జాస్మిన్ జెర్హార్డ్ లు హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే,మిస్ సౌత్ ఆఫ్రికా జోయలైజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ , మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేన్డిర్రియుజ్జ్ పెడ్రోసో, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా డయన్నా క్యాథరీన్ మొర్రిసన్ లు ఇప్పటికే చేరుకున్నారు. ఈనెల 10న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగే ప్రారంభ కార్యక్రమంపై మిస్ వరల్డ్ చైర్ పర్సన్ జూలియా మోర్లీ సన్నాహక, సమన్వయ కార్యక్రమాలను ప్రభుత్వ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.



# ఆర్టీసీ కార్మికుల సమ్మె కవాతు

సమ్మె యధాతథంగా కొనసాగుతుందని వెల్లడి

హైదరాబాద్,మే5(జై భీమ్ న్యూస్):

ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో సోమవారం వారు కవాతు నిర్వహించారు. అందులోభాగంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దనున్న బస్ భవన్‌ను తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సోమవారం ముట్టడించారు. దీంతో బస్ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మరోవైపు సమ్మె యధా విధిగా కొనసాగుతోందని ఆర్టీసీ జేఏసీ ఈ సందర్భంగా ప్రకటించింది. సమ్మె నేపథ్యంలో తమతో చర్చలకు ఆర్టీసీ యాజమాన్యం పిలవకపోవడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బస్సులు ఎక్కడివక్కడ నిలిచిపోతాయని చెప్పారు. తమ సమ్మెకు సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. మే 7వ తేదీ నుంచి తాము తలపెట్టిన సమ్మె యధా విధిగా కొనసాగుతుందని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. కార్మికుల కవాతు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆదివారం ఆర్టీసీ కార్మిక నేతలతో సమావేశమయ్యారు. సమ్మెను ఉప సంహరించుకోవాలని వారికి ఆయన సూచించారు. ఆర్టీసీ సంస్థ ఇప్పుడే లాభాల బాట పడుతోందని వారికి వివరించారు. అంతేకాకుండా.. రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరిన అనంతరం ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన వివరాలను వారికి ఆయన సోదాహరణగా వివరించారు. అయితే ఆర్టీసీ జేఏసీ నేతలు మాత్రం తమ సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని స్పష్టం చేశారు.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తి లేదు

తుపాకీ చేతపట్టిన వారితో చర్చలేమిటి

కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

పెద్దపల్లి,మే5(జై భీమ్ న్యూస్):



మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదనే విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ మేరకు రామగుండంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటని సంజయ్ ప్రశ్నించారు. ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారంటూ బండి సంజయ్ ఎదురు ప్రశ్నించారు. కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. మావోయిస్టులు దశాబ్దాలుగా అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?, మావోయిస్టుల సానుభూతి పరులు సాధించిందేంటని అన్నారు. వారిపై నిషేధం విధించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. మావోయిస్టులు ఎవరున్నా తుపాకీ వీడి లొంగిపావాల్సిందే.. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. పౌర హక్కుల సంఘం నేతలారా.. నక్సల్స్ నచ్చజెప్పండని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. కేవలం సర్వే మాత్రమే జరిగిందన్నారు. ఇక్కడ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. ప్రతి ఇంటికి కచ్చితంగా వెళ్లి నిర్వహించేది కులగణన అని అన్నారు. జనగణన మాదిరిగానే మోదీ ప్రభుత్వం కులగణన చేస్తుందన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు బండి సంజయ్.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# బెదిరింపులు.. భయబ్రాంతులు

మొదటి పేజీ తరువాయి

ఎటువైపు దారితీస్తుందో అర్థం కావడం లేదన్నారు.చివరకు కుటుంబ సభ్యులైన మహిళలను కూడా అసభ్యకరంగా మాట్లాడే స్థాయికి తాగుబోతు వెధవలు తయారవ్వడం సమాజ రక్షణకు విఘాతమన్నారు.ప్రధానంగా మహిళలను చిత్రవధకు గురి చేసే అసభ్యకరమైన బూతు కామెంట్స్ పెడుతూ ఆనంద పడుతున్న చెత్త వెధవల ఐడీసులను సైబర్ క్రైమ్ అధికారులు గుర్తించి కఠినాతి కఠినంగా శిక్షించాలన్నారు.ఒక తల్లి కడుపులో పుట్టి మరో తల్లిని అసభ్యకరంగా మాట్లాడడం ముమ్మాటికి నేరమని తెలిసినప్పటికిని తాగుడు మత్తులో,డ్రగ్స్ మత్తులో, గంజాయి మత్తులో, కుకైన్స్ మత్తులో ఏం చేస్తున్నారో అర్థం కాని స్థాయికి సోషల్ మీడియా బూతు పురాణం దిగజారిపోతుందన్నారు.ప్రధానంగా రాజకీయ నాయకులు అబద్ధాలు ఆడడం ఆనవాయితీగా పెట్టుకున్నారని మనస్సాక్షిని చంపుకొని మైకుల ముందు నిజాయితీపరులమని మాట్లాడితే సరిపోదని దమ్ముంటే తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి లాగా నిజాయితీగా మాట్లాడాలని హితవు పలికారు.పనిచేయ చేతగాని రాజకీయ నాయకుల చెంచా గాళ్లే చిల్లరగాళ్లలా ఎగబడుతూ నిజాయితీపరుల మీద బూతులు మాట్లాడుతున్నారు.సోషల్ మీడియాలో బూతులు మాట్లాడుతున్న చిల్లర వెధవల పట్ల సభ్య సమాజం జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అదే కోణంలో చిల్లర వెధవలకు తగిన బుద్ధి చెప్పే విధంగా నిజాయితీ కలిగిన యువత తక్షణమే స్పందించాలని పిలుపునిచ్చారు.దేశంలో జరుగుతున్న రాజకీయాల దృష్ట్యా నిజాయితీగా మాట్లాడితే చంపేస్తాం, బూతులు తిడతాం,మానసికంగా వేధిస్తాం, అనిచివేస్తాం, కేసులు పెడతాం అంటూ నానా రాద్ధాంతాలు సృష్టిస్తూ బెదిరింపులకు పాల్పడితే మీ అయ్య జేజమ్మ దిగివచ్చిన భయపడే జర్నలిస్ట్ కాదన్న సంగతిని గుర్తుపెట్టుకోవాలన్నారు.ఒరేయ్ చిల్లర వెధవ నీకు బూతులు తిట్టుకోవాలని సంబరం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సూటిగా చెప్పారు.సభ్య సమాజంలో బ్యూరో కసి జర్నలిజాన్ని కొనసాగిస్తూ సమాజం పట్ల చట్టాల పట్ల న్యాయస్థానాల పట్ల గౌరవంతో బ్రతుకుతున్నాం కాబట్టి మర్యాదగా మాట్లాడుతున్నామని తెలిపారు.లేదంటే మేము బూతులు తిడితే ఉరివేసుకొని చస్తావు జాగ్రత్త అంటూ హెచ్చరించారు.ఒకేఆధార్ కార్డుతో,ఒకే సిమ్ముతో,ఒకటి అంతకన్నా మరొకటి తప్ప ఇష్టానుసారంగా ఫేక్ ఐడీస్ ను తయారు చేసుకునే అవకాశాలను పూర్తిగా నిర్మూలించబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకురావాలన్నారు.పైకి నిజాయితీగా మాట్లాడుతూ అంతరంగంలో అబద్దాలు కొనసాగించడం మాకు రాదన్నారు.ప్రతి మనిషికి అంతరాత్మ అనేది ఒకటి ఉంటుందని చేసిన క్రియలను బట్టి ఎవ్వరు అంతరాత్మ నుండి తప్పించుకోలేదని పేర్కొన్నారు.ఈ మధ్యకాలంలో రాజకీయాలను ప్రజాసేవ కోసం ఉపయోగించాల్సింది పోయి పగలపై, కక్షలపై, రాజకీయ ఆధిపత్యాలపై కొనసాగిస్తూ పాస్టర్ ప్రవీణ్ పగడాల లాంటి ఉత్తముణ్ణి హత్య చేయించి చివరకు దానిని స్వీయ ఆక్సిడెంట్ గా చిత్రీకరించారన్నారు.ప్రవీణ్ పగడాల హత్యపై న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తున్న జై భీమ్ పత్రికా టీవీ యజమానినైనా నాపై మానసిక దాడులతో పాటు రాజకీయ ఒత్తిళ్లు,ఇష్టానుసారమైన బెదిరింపు కాల్స్,జై భీమ్ లైవ్ టీవీ డిబేట్స్ లలో బూతులు తిడుతూ ప్రవీణ్ పగడాలను హత్య చేయించిన నాయకుల మెప్పుకోసం బజారు కుక్కలకన్నా హీనంగా బరితెగించి మాట్లాడుతున్నారన్నారు.ప్రవీణ్ పగడాల హత్యపై తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా దమ్మున్న రాజకీయ నాయకుడు ఎవరైనా పర్వాలేదు. జై భీమ్ లైవ్ డిబేట్లో నాతోపాటు నా స్టేట్ బ్యూరోతో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సోషల్ మీడియా అసత్య ప్రచారంతోపాటు కసాయితనం చివరకు ఎంతవరకు దారితీసింది అంటే భర్తను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న జెస్సికా పగడాల సోదరిని కూడా నానా బూతు పదజాలాలతో వేధించే స్థాయికి దిగజారడం ఎక్కడి మూర?త్వమన్నారు.కన్న తల్లిదండ్రులు సంస్కారం నేర్పిస్తే తోటి మహిళలను గౌరవించే బుద్ధి వస్తుంది గానీ సంస్కారం లేని వెధవలే ఇలాంటి చిల్లర పనులకు ఒడిగడతారన్నారు.కసాయి గాళ్లు తలపెట్టే బూతు పురాణాన్ని బట్టి వాళ్ల నాయకుడు ఎంత గొప్ప సంస్కారవంతుడో అర్థమయిపోతుందన్నారు.నాయకుడంటే నిజాయితీని నడిపించే వాడిలా ఉండాలి గానీ బజారుకెక్కి బరిదిగించేవాడుగా ఉండదని హెచ్చరించారు. ఎవ్వని గొప్పతనం వానికి ఉండడంలో తప్పులేదు గాని మహిళల పట్ల అసభ్యకరమైన బూతులు మాట్లాడడం జంతు లక్షణం అన్నారు.ఎస్సీలను బెదిరింపులకు గురిచేసిన భయ ప్రాంతాలకు గురి చేసిన ప్రత్యక్ష దాడులు నిర్వహించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నిర్వహించి పోలీస్ శాఖ రక్షణగా నిలవాలని కోరినారు.జై భీమ్ నినాదం తెలువని చెత్త వెధవలను పట్టించుకోవాల్సిన పనిలేదు అన్నారు.స్వయంగా ప్రపంచ దేశాలతో పాటు భారతదేశంలోని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి భారత రాజ్యాంగాన్ని బలపరుస్తూ రక్షిస్తూ ప్రజల కోసం ఎలాగైతే ప్రాణత్యాగాలకైనా సిద్ధపడ్డారో అదే తరహాలో జై భీమ్ నినాదం కొనసాగిస్తున్న నేను ఏ త్యాగానికైనా సిద్ధపడ్డానని సంగతిని గుర్తుపెట్టుకోవాలన్నారు.జర్నలిజం అనేది రాజకీయం కాదని జర్నలిజానికి రాజకీయానికి చాలా వ్యత్యాసం ఉంటుందని పరోక్షంగా చురకలు వేశారు.రాజకీయ నాయకులను విమర్శిస్తే ప్రశ్నిస్తే బూతులు తిట్టిస్తామని కంకణం కట్టుకుంటే ప్రజలు తరిమికొట్టే రోజు పాతాళ లోకానికి తొక్కివేయబడతారని సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.సంస్కారవంతమైన సమాజంలో జన్మించి... జీవిస్తూ రాజకీయ అందలం ఎక్కగానే అహంకారం నెత్తికెక్కి ఇస్టానుసారమైన బూతులు తిట్టిస్తామని సిద్ధపడితే కాలం రాజకీయ కంచవేసి ఈడ్చి తన్నిని రోజున ఎక్కడో పడతారన్నారు.రాజకీయంలో నిజాలు మాట్లాడాలంటే.... నిజాయితీగా నిలబడాలంటే గుండె ధైర్యం చాలా అవసరం అన్నారు.రాజకీయపరంగా ప్రజలకు మేలు చేసిన నాయకుడే ఎవరినైనా ఎదిరిస్తారన్నారు.పుటకు అబద్ధాలు మాట్లాడే రాజకీయ నాయకులు దినదినానికి ఎక్కువైపోతున్నారని అలాంటి నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.సోషల్ మీడియా కన్నా జర్నలిజం కన్నా అధికారుల కన్నా నాయకుల కన్నా సామాన్య ప్రజలే రాజకీయ నాయకులు ఆగడాలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతున్నప్పటికినీ సిగ్గుతో తలవంచుకొని అబద్ధాలు కొనసాగిస్తూ తిరుగుతున్నారే తప్ప ప్రజలకు మేలు చేయలేకపోతున్నారన్నారు.మీరెన్ని బూతులు తిట్టిచ్చిన అబద్ధం నిజం అబద్ధం కాదన్నారు.మమ్మల్ని తిట్టించేముందు ప్రతి నాయకుని ఇంట్లో మహిళలు ఉంటారని సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.దమ్ముంటే ప్రజలకు సేవ చేయాలి కానీ పనికిమాలిన గాలి మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసగించొద్దన్నారు.తెలంగాణలో కొనసాగుతున్న పరిపాలన దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో కొనసాగుతుందోప్రజలందరూ బేరీజు వేసుకోవాలన్నారు.సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం పట్ల దిశా నిర్దేశాన్ని ప్రకటించడంతోపాటు అప్పుల రాష్ట్రంపై అభివృద్ధి ఎలా సాగుతుందో పూసగొచ్చినట్లుగా ప్రజలకు తెలియజేశారన్నారు.ఏ రాష్ట్రంలోనైనా ఇలాగా దమ్ము ధైర్యంతో నిజాయితీతో సాహసవంతమైన మాటలు మాట్లాడే నాయకుడు ఉన్నారో వాళ్లంతా స్వయంగా బయటకు వచ్చి వాళ్లకు వాళ్లే ప్రజలకు సమాధానం చెప్పుకోవాలన్నారు.వీలైతే సేవ చేయండి లేదంటే మూసుకొని కూర్చోండి గాని జర్నలిస్టులపై విరుచుకుపడి ఇస్టానుసారంగా బూతులు తిట్టిస్తామంటే మాత్రం మీ బట్టలు ఊడే వరకు మీపై కథనాలు రాస్తూనే ఉంటామంటూ తీవ్రంగా హెచ్చరించారు.ప్రతి రాజకీయ నాయకుడు వాళ్ళ వాళ్ళ కనుసందుల్లో కొనసాగుతున్న సోషల్ మీడియా పట్ల ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు చేస్తూ జాగ్రత్తలు పాటించే విధంగా అప్రమత్తం చేయాలని కోరినారు.

# రూపాయి అప్పకూడా పుట్టని పరిస్థితి

మొదటి పేజీ తరువాయి



చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు-చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టు-బడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటు-ంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు-, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

## ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల కొరత

న్యూఢిల్లీ : దేశ ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన న్యాయవ్యవస్థ కొలువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కేసులను పరిష్కరించేందుకు తగినంత మంది న్యాయమూర్తులు లేకపోవడంతో పెండింగ్ కేసులు ఎక్కడికక్కడే పేరుకుపోతున్నాయి. ప్రత్యేకించి ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల కొరత మరింత తీవ్రంగా ఉంది. న్యాయ శాఖ తాజా డేటా ప్రకారం, దేశంలో మొత్తం 25 హైకోర్టులు ఉండగా..వీటిలో 1,114 న్యాయమూర్తులు నియమించాల్సివుండగా ప్రస్తుతం 769 మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. ఇంకా 345 పోస్టులు అంటే 30 శాతం కంటే ఎక్కువ ఖాళీగా ఉన్నాయి. ఖాళీల కారణంగా దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టుల్లో కలిపి 62,96,798 కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. దేశ రాజధాని నగరమైన న్యూఢిల్లీ వంటి అత్యంత కీలకమైన చోట కూడా అక్కడి హైకోర్టులో న్యాయమూర్తుల కొరత తీవ్రస్థాయిలో ఉంది. గత వారం ఢిల్లీ హైకోర్టు తన రోజువారీ కేసు జాబితాలో అన్ని కేసులను న్యాయమూర్తుల కొరత కారణంగా విచారణ చేపట్టలేకపోయింది. ఇది న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న వ్యవస్థాగత సవాళ్లను గుర్తు చేస్తోంది. విదేశాలకు వెళ్లడానికి అనుమతి కోరుతూ మోసం, ఫోర్జరీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి చేసిన సాధారణ దరఖాస్తు విచారణ సందర్భంగా ఈ పరిశీలన వచ్చింది. ఢిల్లీ హైకోర్టుకు 60 జడ్జి పోస్టులు మంజూరైతే, 36 మంది న్యాయమూర్తులతో మాత్రమే పనిచేస్తుంది. దాదాపు 40 శాతం న్యాయ మూర్తి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఢిల్లీ ఉన్నత న్యాయస్థానంలోనే ఏకంగా 1,34,090 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అత్యధిక సంఖ్యలో ఖాళీలతో అలహాబాద్ హైకోర్టు నిలిచింది. ఇక్కడ 160 పోస్టులు ఉండగా 81 ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్టులో 11,76,229 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పంజాబ్, హర్యానా హైకోర్టులో 85 పోస్టులకు 32 ఖాళీలున్నాయి. సిక్కిం, మేఘాలయ హైకోర్టులు మాత్రమే ఖాళీలను నివేదించాయి. పార్లమెంటులో న్యాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 150 మంది హైకోర్టు న్యాయమూర్తుల నియామక ప్రతిపాదనలు ప్రస్తుతం ప్రభుత్వం, సుప్రీంకోర్టు కొలీజియం మధ్య వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. మరో 205 ఖాళీల కోసం, సంబంధిత హైకోర్టు కొలీజియంల నుంచి ప్రతిపాదనలు అందాల్సివుంది. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025' నివేదిక ప్రకారం.. 2020 , 2024 మధ్య భారత కోర్టులలో పెండింగ్ కేసులు దాదాపు 20 శాతం పెరిగాయి.

## ఇజ్రాయిల్ విమానాశ్రయంపై హౌతీ తిరుగుబాటుదారుల క్షిపణి దాడి

టెల్ అవీవ్ : ఇజ్రాయిల్‌లోని ప్రధాన విమానాశ్రయం టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఆదివారం ఉదయం క్షిపణి దాడి జరిగింది. యెమెన్‌లో హౌతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన ఈ క్షిపణి విమానాశ్రయం మూడవ టెర్మినల్‌కు కేవలం 75 మీటర్ల దూరంలో పడింది. విమానాశ్రయం యాక్సెస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న తోటలో ఈ క్షిపణి పడింది. దీంతో అక్కడ 25 మీటర్ల లోతైన గొయ్యి ఏర్పడింది. ఈ దాడిలో ఎనిమిది మంది గాయపడ్డారు. విమానాశ్రయంలో కార్యకలాపాలకు దాదాపు గంటసేపు ఆటకం కలిగింది. ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. నాలుగు అంచెల ఇజ్రాయిల్ వాయు రక్షణను దాటుకుని, దేశంలోని అత్యంత సున్నితమైన విమానాశ్రయం పరిసరాల్లో క్షిపణి పడటం ఇజ్రాయిల్ అధికారుల్లో ఆందోళన కలిగిస్తుంది. క్షిపణిని అడ్డుకునేందుకు తాము చేసిన అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయని, విమానాశ్రయంలో పడిన తరువాత దట్టమైన పొగలు అలముకున్నాయని ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) తెలిపాయి. గాజా స్ట్రిప్‌పై సైనిక కార్యకలాపాలను మరింత తీవ్రతరం చేయాలా.. వద్దా.. అనే విషయంపై నిర్ణయం తీసుకోవడానికి ఇజ్రాయిల్ క్యాబినేట్ మంత్రులు ఆదివారం సాయంత్రం సమావేశం కానుండగా ఈ క్షిపణి దాడి జరగడం గమనార్హం. ఈ దాడిపై హౌతీ సైనిక ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ యాహ్యా సారీ ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఇజ్రాయిల్ విమానాశ్రయంపై తమ బృందం హైపర్‌సోనిక్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిందని తెలిపారు.

## భారత్ అలర్ట్‌తో కొలంబో ఎయిర్‌పోర్టులో విస్తృత తనిఖీలు

కొలంబో : చెన్నై నుండి ఇక్కడకు వచ్చిన విమానానికి సంబంధించి శనివారం కొలంబో ఎయిర్‌పోర్టులో విస్తృతమైన భద్రతా తనిఖీలు జరిగాయి. పహల్గాం దాడితో సంబంధమున్న అనుమానితుడు చెన్నై నుండి కొలంబో వెళ్లే విమానం ఎక్కి వుండొచ్చునని అనుమానిస్తున్నట్లు భారత అధికారుల నుండి సమాచారం అందడంతో ఈ సోదాలు నిర్వహించినట్లు శ్రీలంక పోలీసులు తెలిపారు. మొత్తంగా ప్రయాణికులందరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు చెప్పారు. భారత అధికారులు ఇచ్చిన గుర్తింపుతో సరిపోలే వారు ఎవరూ కనిపించలేదని శ్రీలంక ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. చెన్నై నుండి ఉదయం 11.59 గంటలకు కొలంబో చేరుకున్న యుఎల్ 122 విమానంలో సమగ్ర భద్రతా సోదాలు జరిగాయని శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. చెన్నై ఏరియా కంట్రోల్ సెంటర్ తమను అలర్ట్ చేయడంతో స్థానిక అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టామని తెలిపింది. అనుమానించదగ్గ వ్యక్తులెవరూ లేకపోవడంతో తదుపరి కార్యకలాపాలకు అనుమతి ఇచ్చినట్లు పేర్కొంది.

## లేబర్ పార్టీ విజయం

### రెండోసారి ప్రధాని పదవి చేపట్టనున్న అల్బనీస్



కాన్‌బెర్రా : ఆస్ట్రేలియా సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌కి చెందిన పాలక మధ్యే వామపక్ష లేబర్ పార్టీ విజయం సాధించింది. దీంతో ప్రధాని ఆంథోని అల్బనీస్ వరుసగా రెండోసారి ప్రధాని పదవి చేపట్టనున్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో సిడ్నీలో మద్దతుదారులను ఉద్దేశించి అల్బనీస్ శనివారంయ విజయోత్సవ ప్రసంగం చేశారు. ఆస్ట్రేలియన్లు మెజారిటీ లేబర్ ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకున్నారని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితులు నెలకొన్న వేళ.. ఆస్ట్రేలియన్లు ఆశావాదంతో ప్రవర్తించారని అన్నారు. ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ తన ఓటమిని అంగీకరించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తమ పార్టీ తగిన రీతిలో పని చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇందుకు తాను పూర్తి బాధ్యత స్వీకరిస్తున్నానన్నారు. ప్రధాని అల్బనీస్‌కు అభినందనలు తెలిపారు. 150సీట్లు కలిగిన ప్రతినిధుల సభలో పాలక సెంటర్ లెఫ్ట్ లేబర్ పార్టీకి 82సీట్లు వస్తాయని ఆస్ట్రేలియా ఎన్నికల కమిషన్ అంచనా వేసింది. ఇప్పటివరకు 85.5శాతం ఓట్లు లెక్కింపు పూర్తయింది. ప్రతిపక్ష కన్జర్వేటివ్ సంకీర్ణానికి 37సీట్లు వస్తాయని పేర్కొంది. మైనర్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు కలిపి 13సీట్లు గెలుచుకునే అవకాశం వున్నట్లు కనిపిస్తోందని కమిషన్ పేర్కొంది. లేబర్ పార్టీ 76సీట్లు గెలుస్తుందని, ప్రతిపక్ష సంకీర్ణం 36సీట్లు గెలుపొందుతుందని మైనర్ పార్టీలు, స్వతంత్రులు కలిసి 13సీట్లను గెలుచుకుంటారని, తదుపరి పార్లమెంట్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఎన్నికల విశ్లేషకుడు ఆంథోనీ గ్రీన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే పార్లమెంట్‌లో దిగువ సభ అయిన ప్రతినిధుల సభలో పార్టీలకు మెజారిటీ అవసరం. గత ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ రాలేదు. ఎన్నికలు ముగిసిన 17రోజుల తర్వాత కీలకమైన స్వతంత్ర ఎంపీలు లేబర్ పార్టీకి మద్దతునిస్తామని ప్రకటించారు.


## సిబిఎస్ఇ ఫలితాల తేదీ ఇంకా ఖరారు చేయలేదు

న్యూఢిల్లీ : సిబిఎస్ఇ 10, 12వ తరగతి ఫలితాల కోసం దేశ వ్యాప్తంగా దాదాపు 42లక్షల మందికి పైగా విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ నెల 6న ఉదయం 11గంటలకు సిబిఎస్ఇ 10, 12వ తరగతి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు బోర్డు పేరిట ఒక సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంది. దీనిన్ని సిబిఎస్ఇ ఖండించింది. ఆ లేఖ నకిలీదని, దాన్ని తాము విడుదల చేయలేదని సిబిఎస్ఇ స్పష్టం చేసింది. బోర్డు ఫలితాల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన ఏదీ తాము విడుదల చేయలేదని బోర్డు తేల్చి చెప్పింది. ధ్రువీకరణ కాని వార్తల్ని షేర్ చేయవద్దని, సరైన సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులను కోరింది.మన దేశంలో 7,842 కేంద్రాలు, మరో 26 దేశాల్లో నిర్వహించిన సిబిఎస్ఇ 10, 12వ తరగతి పరీక్షలకు దాదాపు 42లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 24.12 లక్షల మంది పదో తరగతి పరీక్షలు, 17.88లక్షల మంది 12వ తరగతి పరీక్షలు రాశారు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 మధ్య సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## సంపాదకీయం

# కులగణన: ఆవశ్యకత, సవాళ్లు

భారత దేశంలో కులగణన ఎప్పుడూ ఒక వేడి చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత దేశంలో అన్ని కులాల సమగ్ర గణన జరగలేదు. 1951 నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కలలో కేవలం షెడ్యూల్డ్ కులాలు, తెగల గణాంకాలను మాత్రమే సేకరించి ప్రచురించారు. ఇతర కులాల సమగ్ర గణన ఇప్పటి వరకు జరగలేదు. అయితే 2011లో సామాజిక, -ఆర్థిక కులగణన జరిగింది కానీ దాని ఫలితాలు ఇంకా అధికారికంగా విడుదల కాలేదు. ఇప్పుడు 2025లో జరగబోయే జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్య, ఉద్యోగ రంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్య తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా, న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతేకాకుండా కులగణన వివిధ కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి, వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి, వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఒక బలమైన పునాదిని అందిస్తుంది. చారిత్రక అన్యాయాలను సరిదిద్దడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలకపాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి, వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి రంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు. ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, ఇతర పరిశోధకులకు కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి, వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి, ఒక విలువైన వనరుగా ఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. భారత దేశం విశాల జనాభా, భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్ద సవాలు. దేశంలో వేల సంఖ్యలో కులాలు, ఉపకులాలు ఉన్నాయి. వాటిని ఖచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. దీనికి స్పష్టమైన, ప్రామాణికమైన వర్గీకరణ మార్గదర్శకాలను అభివృద్ధి చేయడం అవసరం. భాషా, ప్రాంతీయ వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే సాంకేతికతను ఉపయోగించి డేటాను విశ్లేషించాలి, నిపుణుల సలహాలు తీసుకోవాలి. కాలక్రమేణా వ్యక్తులు, సమూహాలు తమ కుల గుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. రిజర్వేషన్ల కోసం లేదా సామాజిక ఉన్నతి కోసం ఇలా జరగవచ్చు. ఈ సమస్యను అధిగమించడానికి ప్రజల నుండి నేరుగా వారి కుల వివరాలను అడగడం, స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం ఉత్తమం. డేటా సేకరణలో పక్షపాతం కూడా ఒక ముఖ్యమైన సవాలు. గణన సిబ్బంది వారి వ్యక్తిగత నమ్మకాలు లేదా అంచనాల ఆధారంగా తప్పుగా డేటా నమోదు చేసే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి సిబ్బందికి కులం సున్నితత్వాన్ని ఖచ్చితమైన డేటా సేకరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమగ్రమైన శిక్షణ ఇవ్వాలి. పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి, యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించాలి. కులగణన రాజకీయంగా సున్నితమైన అంశం కాబట్టి తప్పుడు సమా చారం ఇవ్వడానికి లేదా డేటాను తారుమారు చేయడానికి ఒత్తిడులు ఉండవచ్చు. డేటా సేకరణ ప్రక్రియను పారదర్శకంగా ఉంచడం, డేటా భద్రత గోప్యతను నిర్ధారించడం చాలా ముఖ్యం. రాజకీయ జోక్యాన్ని నివారించడానికి స్వతంత్ర సంస్థల పర్యవేక్షణను ఏర్పాటు చేయాలి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనిని అధిగమించడానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం, దశలవారీగా గణన నిర్వహించడం, వనరులను తెలివిగా కేటాయించడం అవసరం. ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కూడా ముఖ్యమైనది. కులగణన ఉద్దేశం, దాని సంభావ్య ఉపయోగాల గురించి ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు తప్పుడు సమాచారం ఇవ్వవచ్చు లేదా సహకరించకపోవచ్చు. దీనిని అధిగమించడానికి విస్తృతమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి. మీడియా ప్రజా నాయకుల సహకారం తీసుకోవడం కూడా ఉపయోగపడుతుంది. చివరగా సేకరించిన కులాల డేటా గోప్యత, భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం. డేటా లీక్ కావడం లేదా దుర్వినియోగం కావడం జరిగితే తీవ్రమైన పరిణామాలు ఉండవచ్చు. డేటా నిల్వ, నిర్వహణ కోసం కఠినమైన భద్రతా ప్రోటో కాల్‌లను అనుసరించాలి అధునాతన సాంకేతికతలను ఉపయోగించాలి. కులగణన సఫలం కావాలంటే అనేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. స్పష్టమైన లక్ష్యాలు, పరిధిని నిర్దేశించడం, సమగ్రమైన ప్రణాళిక వ్యూహం రూపొందించడం, ఖచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం, నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కులగణన మరింత విజయవంతం కాగలదు. సామాజిక న్యాయం సమానత్వం సాధనలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.



# పారిశ్రామిక తిరోగతి!




గత నాలుగేళ్ళలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పారిశ్రామిక ఉత్పత్తిలో తగ్గుదల నమోదు కావటం భారత ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రమాద ఘంటిక. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి నానాటికీ తగ్గుతున్న దాని పర్యవసానమే ఈ పరిస్థితి! భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగమిస్తున్నదని గత కొంతకాలంగా ఢంకా భజాయిస్తున్న మోడీ సర్కారు పనితీరుకు ఇది అక్షరాలా ప్రతికూల నివేదిక. ప్రజల ఆర్థిక స్థితి రోజురోజుకూ దిగజారుతున్నదని, గత్యంతరం లేని పరిస్థితుల్లో- ప్రజలు తమ రోజువారీ జీవన వ్యయాన్ని కూడా తగ్గించుకుంటున్నారని కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపి) తేటతెల్లం చేస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం ప్రధాన పారిశ్రామిక రంగాలన్నీ ఉత్పత్తిలో గణనీయంగా తగ్గుదలను నమోదు చేశాయి. కోవిడ్ ఉత్పాతం తరువాత ఇంత తక్కువ వృద్ధి రేటు నమోదు కావడం ఇదే మొదటిసారి. 2021 -22లో 11.4 శాతంగా నమోదైన వృద్ధి రేటు ఈ ఏడాది 4 శాతానికే పరిమితం అయింది. 2023 %-% 24 ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూసినా ఇది 1.9 శాతం తక్కువగా ఉంది. మేకిన్ ఇండియా పేరిట కేంద్ర ప్రభుత్వం హడావిడి చేస్తున్నప్పటికీ- అంకెల్లో వ్యక్తమవుతున్న వాస్తవ దృశ్యం ఇదీ! ప్రజల ఆదాయాన్ని పెంచే చర్యలు చేపట్టకుండా పాలకులు ఎన్ని ప్రగల్భాలు పలికినా ఫలితం ఉండదు అనటానికి ఐఐపి నివేదిక నిదర్శనం. మోడీ ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలను నెత్తిన వేసుకొని, ప్రైవేటీకరణను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది. అంబానీ, అదానీ తదితరులకు లాభాలను దోచిపెట్టేలా పనిగట్టుకొని ప్రభుత్వరంగ సంస్థలను దెబ్బ తీస్తోంది. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని దేశ యువతకు ఆశ కల్పించి, గద్దెనెక్కాక ఆ మాటనే పూర్తిగా మర్చిపోయింది. ప్రజలు దానిని గుర్తు చేస్తుంటే- జీవన ప్రమాణాల మెరుగుదలకు ఏవిధంగానూ దోహదపడని ఉన్మాదం, ఉద్రేకాల వైపు యువతీ యువకులను మళ్లిస్తోంది. ఉదార ఆర్థిక విధానాల్లో భాగంగా శాశ్వత నియామకాలకు స్వస్తి చెప్పి, అన్నింటా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగు పద్ధతుల్లోనే ఉద్యోగులను నియమిస్తోంది. ఆఖరికి దేశభద్రతకు అత్యంత కీలకమైన రక్షణరంగంలోనూ లక్షలాది పోస్టులూ ఖాళీగా ఉన్నా- అగ్నివీర్ పేరిట తాత్కాలిక నియామకాలతోనే కాలయాపన చేస్తోంది. గ్రామీణ ప్రజలకు కాస్త ఆదాయాన్ని గ్యారంటీ చేసే ఉపాధి హామీ చట్టాన్ని ఏటేటా నిధులు తగ్గించటం ద్వారా నిర్వీర్యం చేస్తూ వస్తోంది. గ్రామీణ భారతానికి వెన్నెముకలా ఉన్న వ్యవసాయరంగం రాయితీల తగ్గింపు, అరకొర మద్దతు ధరతో నానాటికీ కుదేలవుతోంది. సాఫ్ట్‌వేర్ మొదలుకొని ప్రతి ప్రైవేటు, కార్పొరేటు రంగంలోనూ ఉద్యోగులపై పనిభారం పెంచటం, నిజవేతనాలు తగ్గించటం కొన్నేళ్లుగా సాగుతోంది. వీటన్నింటి పర్యవసానంగా ప్రజల ఆదాయాలు తగ్గి, కొనుగోలు శక్తి క్షీణించిపోతోంది. ఆహారం, బట్టలు తదితర రోజువారీ వినియోగ వస్తువులపై ప్రజల ఖర్చు గతేడాదితో పోలిస్తే 4.7 శాతం తగ్గినట్టు కన్జూమర్ నాన్ డ్యూరబుల్ పద్దు స్పష్టం చేస్తోంది. రోజువారీ అవసరాలను తీర్చుకోలేని స్థితిలో ప్రజలున్నారని చెప్పటానికి ఇది సూచిక. వాహనాలు, గృహోపకరణాలు వంటి వినిమయ వస్తువుల ఉత్పత్తి కూడా మందగించింది. నెలవారీ చెల్లింపుల (ఇఎంఐ) పద్ధతిని కంపెనీలు ప్రోత్సహిస్తున్నాయి కాబట్టే- ఈ రంగంలో ఈపాటి కొనుగోళ్ళు అయినా జరుగుతున్నాయి. ఆర్థికమాంద్యం ఆవరిస్తున్న పరిస్థితుల్లో రానున్న కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి మరింత క్షీణించే ప్రమాదముందని ఆర్థికవేత్తల హెచ్చరిక. అమెరికా విధిస్తున్న పన్నుల భారం కూడా మన ఎగుమతులపై తీవ్రంగా ఉంటుంది. ఆక్వా తదితర రంగాలపై ఆ ప్రభావం ఇప్పటికే పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి గురించి కబుర్లతోనే కాలక్షేపం చేయకుండా- క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు అనుగుణంగా వ్యవహరించాలి. ప్రజల నిజ వేతనాలను పెంచే ముమ్మర చర్యలు చేపట్టాలి. పైకి ఆడంబరంగా కనిపించే ఉదార ఆర్థిక విధానాలు కార్పొరేట్లకు లాభాలు కురిపించి, సామాన్యులకు అంతకుమించిన కష్టనష్టాలను చవిచూపిస్తాయన్న వాస్తవం ఇప్పటికే ఆచరణలో తేలిపోయింది. వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వరంగాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రజల కొనుగోలుశక్తిని పెంచాలి. తద్వారా పారిశ్రామిక, ఆర్థిక రంగాలను మెరుగుపరచాలి.

# సరస్వతీ ప్రియ పుత్రుడు

పింగళి నాగేంద్రరావు ... తెలుగు సినిమా రంగంతో విడదీయరాని బంధం, సంబంధం అనుబంధం ఉన్న గొప్ప రచయిత. తెలుగు సినిమా రచయిత మాత్రమే కాదు. పాత్రికేయుడు, నాటక రచయిత కూడా. కృష్ణా పత్రిక, శారద పత్రికల్లో ఆయన ఉపసంపాదకుడుగా పనిచేసారు. వింధ్య రాణి, నా రాజు, జేబున్నీసా, మేవాడు రాజ్య పతనం, క్షాత్ర హిందు, నా కుటుంబం, గమ్మత్తు చావు తదితర నాటకాలు ఆయన రాసినవే. అయన ఒక రచయితగా తెలుగు సినీ రంగానికి చేసిన సేవ మరిచి పోలేనిది. సినిమా సంభాషణలలో కొత్త హాస్య పదాలు సినిమాలలో కొత్త పాత్రలు సృష్టించి మరెన్నో ప్రయోగాలు చేసి సినీ సాహిత్య స్వరూపాన్ని మార్చివేసిన సినీ సరస్వతీ పుత్రుడు. జానపదమైనా, పౌరాణికమైనా, సాంఘికమైనా జానపదులు సైతం మెచ్చే సరళ భాషను ఉపయోగించిన సినీ ఆదికవి. "సాహసం శాయరా డింభకా", "చూపులు కలిసిన శుభవేళ", "లాహిరి లాహిరి లాహిరిలో", "అహ నా పెళ్ళంట" వంటి సినిమాల పేర్లు పింగళి పాటల్లోనుంచి తీసుకున్నవే. 1939లో తీసిన గుణ సుందరి సినిమాలో పింగళి రాసిన 'శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే' పాట నేటికీ మంగళ హారతి గా పాడుకోవడం వింటూనే ఉన్నాం. పింగళి నాగేంద్రరావు 29 డిసెంబరు 1901న శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణంలో జన్మించారు. నాగేంద్రరావు తండ్రి గోపాలకృష్ణయ్య, తల్లి మహాలక్ష్మమ్మ. పింగళి బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలోనే జరిగింది. పింగళి చిన్నతనంలోనే సాహిత్యంతోబాటు వృత్తి విద్యలను కూడా అధ్యయనం చేశారు. పింగళి లోని సాహిత్య పిపాసను గమనించిన భోగరాజు పట్టాభి సీతారామయ్య, మట్నూరి కృష్ణారావు పింగళిని ప్రోత్సహించారు. 1917లో పింగళి మెకానికల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా తీసుకున్నారు. తరవాత మచిలీపట్నంలోనే కొంతకాలం ఉపాధ్యాయునిగా పనిచేశారు. 1918లో ఖరగ్పూర్ రైల్వే వర్క్ షాపులో అప్రంటీసుగా చేరారు. ప్రముఖ యోగా గురువు బులుసు రామజోగారావు ఉపన్యాసాలకు ప్రభావితుడై 1920లో రైల్వే ఉద్యోగానికి రాజీనామా చేసి పింగళి జాతీయోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆయన దివ్యజ్ఞాన సమాజం (థియోసాఫికల్ సొసైటీ) సభ్యుడిగా నమోదై ఉత్తర భారత దేశ మంతా పర్యటించి సబర్మతీ ఆశ్రమంలోచేరి బ్రహ్మచర్యం పాటించాలని నిర్ణయించుకుని జీవితాంతం బ్రహ్మచారిగా వుండిపోయారు. కొంతకాలం కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారు. అప్పుడే 'జన్మభూమి' అనే దేశభక్తి పద్యకావ్యాన్ని రచించారు. ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వాధికారులకు ఆగ్రహానికి గురై, పింగళి జైలు పాలు కావాల్సి వచ్చింది. విడుదలయ్యాక పట్టాభి సీతారామయ్య సలహా మేరకు 1923లో 'శారద' అనే పత్రికకు సహసంపాదకుడుగా చేరి తన సాహిత్య రచనా వ్యాసంగం మీద దృష్టి సారించారు. అదే సమయంలో బెంగాలి నాటకకర్త డి.ఎల్.రాయ్ రచించిన 'మేవార్ పతన్', 'పాషాణి' నాటకాలను తెలుగులోకి అనువదించారు. అనువాద నాటకాలు కృష్ణాపత్రికలో ధారావాహికలుగా వెలువడ్డాయి. అదే స్ఫూర్తితో 'జేబున్నీసా', 'వింధ్యరాణి', 'నారాజు', 'క్షాత్రహిందూ', 'ఒకే కుటుంబం' వంటి నాటకాలను రాసి నాటక రచయితగా మంచి పేరు సంపాదించారు. వాటిలో 'ఒకే కుటుంబం' నాటక రచనకు 1939లో నవ్యసాహితి సమితి సంస్థ ఉత్తమ నాటక రచనా బహుమతిని ప్రదానం చేసింది. విజయా సంస్థకు ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలం ఆస్థాన కవిగా భాసిల్లిన సాహిత్య వేత్త పింగళి. 1955 లో మిస్సమ్మలో లీల పాడిన రావోయి చందమామ మా వింత గాథ వినుమా, ఏమిటో ఈ మాయ ఓ చల్లని రాజా వెన్నెల రాజా అనే పాటలు ఇప్పటికీ బహుళ వ్యాప్తంగా ఉన్నాయి. మిస్సమ్మ పాత్రకోసం పింగళి ఆత్మాభిమానం, పెంకితనం, తలబిరుసుతనంతో కూడిన సంభాషణలు రచించారు. పాండవుల వేషాలకు తగిన వారు దొరక లేదని, పాండవుల ప్రస్తావన అడుగడునా వస్తూనేవున్నా వారు తెరమీద కనపడకుండా పింగళి చిత్రకథను రూపొందించి హిట్ చేసిన పౌరాణిక సినిమా 'మాయాబజార్'. భారతీయ సినీ స్వర్ణోత్సవం సందర్భంగా సి ఎన్ ఎన్, ఐ బి ఎన్ సంస్థ వంద ఆల్ టైం గ్రేట్ భారతీయ సినిమాల గుర్తింపుకోసం సర్వే నిర్వహిస్తే, మాయాబజార్ సినిమా ప్రథమ స్థానంలో నిలిచింది. ఘటోత్కచ రాక్షస గణం లోని గురువు పేరును చినమయ అని నామకరణం చేశాడు. పింగళి... "మాయ" తెలుగు పదానికి 'బజార్' అనే ఉర్దూ పదం చేర్చి పౌరాణిక చిత్రానికి మకుటంగా పెట్టడం, ఎక్కడా 'బజార్' అనే పదాన్ని చిత్రంలో రానీయకుండా జాగ్రత్తపడడం పింగళి రచనా సామర్థ్యానికి ఉదాహరణ. ఈ సినిమా అద్భుత విజయాలను నమోదు చేసిన విషయం అవగతమే. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో యేకకాలంలో నిర్మించిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో సత్యపీఠం, ప్రియదర్శిని, తస్మదీయులు, దుష్టచతుష్టయము, జియ్యా, వీరతాళ్ళు, రత్నగింబళి, గిల్పం, శాకంబరీ దేవి ప్రసాదం వంటి కొత్త పదాలను పింగళి ప్రవేశపెట్టారు. 'ఎవరూ కనిపెట్టకుండా మాటలెలా పుడతాయి' అంటుండే వారు. 'రసపట్టులో తర్కం కూడదు', 'భలే మామా భలే', 'ఇదే మన తక్షణ కర్తవ్యము' వంటి మాటల్ని కూడా ప్రయోగాత్మకంగా వాడగా, నేటికీ అవి వాడుకలో వుండటం విశేషం.. 1958లో పింగళి నాగేంద్రరావు జయంతి సంస్థ కె.వి.రెడ్డి దర్శకత్వంలో నిర్మించిన 'పెళ్లినాటి ప్రమాణాలు' చిత్రానికి, 1960 లో సారథీ వారి 'మహాకవి కాళిదాసు' సినిమాకి కథ, మాటలు, పాటలు సమకూర్చారు. 1959లో విజయావారి 'అప్పుచేసి పప్పుకూడు' సాంఘిక కామెడీ చిత్రానికి పాటలు మాత్రం రాశారు. 'మహాకవి కాళిదాసు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా రజత పతాకాన్ని పొందింది. తమిళంలోని 'జగదల్ ప్రతాపన్' చిత్రాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయా సంస్థ 1961లో 'జగదేకవీరుని కథ' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ చిత్రంలో పౌరాణిక అంశాలను మేళవిస్తూ పింగళి ఈ చిత్రానికి నవరస భరితంగా రచన చేశారు..1962లోనే బి.ఎస్. రంగా నిర్మించిన 'మహామంత్రి తిమ్మరుసు' చిత్రానికి కథ, మాటలు పాటలు పింగళి సమకూర్చారు. ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో రాష్ట్రపతి రజత పతకం దక్కింది. గుమ్మడి చలనచిత్ర జీవితంలో ఈ చిత్రం ఒక కలికి తురాయి. 1963లో కె.వి.రెడ్డి జయంతి పిక్చర్స్ బ్యానర్ మీద 'శ్రీకృష్ణార్జున యుద్ధం' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు పింగళి సమకూర్చారు. అర్జునుడు వేసే వేషానికి సరదాగా 'అజిభీదఫపా స్వాములు' అని అర్జునుని వివిధ నామాలను గుర్తుచేస్తూ పేరు పెట్టారు పింగళి. 'సి.ఐ.డి' (1965), రాజకోట రహస్యం' (1971) చిత్రానికి, 'శ్రీకృష్ణసత్య' (1971) చిత్రానికి పింగళి మాటలు, పాటలు సమకూర్చారు. ఎన్ టి ఆర్ 1977లో నిర్మించిన 'చాణక్య చంద్రగుప్త' సినిమాకు చివరి సారిగా పింగళి కథ, మాటలు సమకూర్చాడు. పింగళి నాగేంద్రరావు 1971 మే 6న కన్నుమూశారు.

# భారత్ పై అణ్వాయుధాలతో విరుచుకుపడతాం




పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం భారత ప్రభుత్వం వరుస సమావేశాలు నిర్వహించి బాధ్యులకు తగిన బుద్ధి చెప్పాలని నిర్ణయించింది. ఈ దాడిలో పాక్ హస్తం ఉందని.. దాయాది దేశంతో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకుంది. ఈ విషయంలో మోడీ సర్కార్.. భారత ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దీంతో ఏ క్షణమైనా భారత్ దాడి చేసే అవకాశం ఉందని.. ఇప్పటికే సరిహద్దు ప్రాంతాలకు భారీగా సైన్యాన్ని, యుద్ధ విమానాలను దింపింది. అయితే, దాడి జరిగినప్పటి నుంచి భారత్ నిశబ్దంగా ఉండటంతో.. ఎదో జరుగుతుందని పాక్ ఆందోళనలో ఉంది. ఈ క్రమంలో పాకిస్తాన్.. బెదిరింపులు, కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఇప్పటికే, సింధు జలాలను మళ్లించేందుకు భారత్ చేపట్టే ఏ నిర్మాణమైనా ధ్వంసం చేస్తామని పాక్ మంత్రి బెదిరింపు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా పాకిస్తాన్ రాయబారి ముహమ్మద్ ఖలీద్ జమాలీ కూడా.. భారత్ పై అణ్వాయుధాలతో విరుచుకుపడతామని బెదిరించే ప్రయత్నం చేశారు. రష్యాలో ఓ ఇంటర్వ్యూ సందర్భంగా ఖలీద్ మాట్లాడుతూ.. భారత్, తమ దేశంపై సైనిక చర్య ప్రారంభిస్తే.. పాక్ అణ్వాయుధాలను దాడి చేస్తుందని చెప్పాడు. "భారత ఉన్మాద మీడియా, ఆ వైపు నుండి వస్తున్న బాధ్యతారహిత ప్రకటనలు మమ్మల్ని తప్పనిసరిగా స్పందించేలా చేస్తున్నాయి. ఇటీవల లీకైన పత్రాల్లో భారత్, పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలపై దాడి చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. తమ దేశంపై దాడి జరగబోతోందని.. ఒకవేళ భారత్, యుద్ధానికి వస్తే.. పాక్ అణ్వాయుధాలతో సహా పూర్తి శక్తిని ప్రయోగిస్తుంది" అని ఖలీద్ బెదిరించే ప్రయత్నం చేశాడు.

# జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ లీగల్ సహకరం అందించబడును

**చైర్మన్ డాక్టర్ సుప్రియా రత్న కుమార్ గౌడిపేరు**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

నర్సంపేటలో ఏర్పాటు చేసిన సమావేశం లో జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రాజెక్ట్ చైర్మన్ సుప్రియా రత్న కుమార్ గౌడ్ మాట్లడుతూ నిరాదరణకు గురైన ప్రజలకు మెడికల్, లీగల్ సర్వీస్ అందించడం కోసం ఈ ట్రస్ట్ ఎర్పాటు చేశామని దీనిని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ సమాజంలో సామాజిక వ్యతిరేక కార్యకలాపాలను నిర్మూలించడానికి, వైద్య సేవల ద్వారా ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సహాయపడుతుంది. ప్రాజెక్ట్ ప్రాన్ పబ్లిక్ రీడ్రెస్సల్ అసోసియేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఉచిత వైద్య సేవలు, చట్టపరమైన అవగాహన శిబిరాలు, వర్కనెట్‌వర్క్ చక్రవర్తీ హాస్పిటల్ హన్మకోండ సహకారంతో జికె నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుప్రియా రత్న కుమార్ గౌడిపేరు, లండన్, ఎం ఆర్ సి యూఎస్‌ఎలోని న్యూజెర్సీ నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంది, నాగో ఎన్ జిఓ 13 రాష్ట్రాల్లో న్యూ ఢిల్లీ లోని ప్రధాన కార్యాలయంతో వివిధ ప్రాజెక్టులతో పనిచేస్తోంది, రి. నం.725, తెలంగాణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారం ద్వారా ఈ ప్రాజెక్టును నిర్వహిస్తోంది. మా ట్రస్ట్ ఆరోగ్య కార్డుతో లభించే సేవలు ఉచిత ఒపీడీ కన్సల్టేషన్లు, డయాగ్నస్టిక్ పరీక్షలపై డిస్కౌంట్లు 50%,చికిత్స ఖర్చులపై రాయితీలు 50%, ఉచిత ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాల్లో ప్రాధాన్యత మా సంస్థ ద్వారా అత్యవసర వైద్య సహాయానికి మార్గనిర్దేశం డాక్టర్ తారున్ కుమార్ రెడ్డి (క్రిటికల్ కేర్), డా.ఎ వి మోహన్ రెడ్డి (ఎంఎస్ జనరల్ సర్జన్)డాక్టర్ ఎ. చంద్రికా రెడ్డి (ఎంఎస్ జనరల్ సర్జన్),డాక్టర్ రామకృష్ణ (ఎండి జనరల్ మెడిసిన్),డాక్టర్ పాద్మాజా (క్రిటికల్ కేర్) మా కార్డు పొందడానికి అర్హులు వికలాంగులు, అనాథలు, అన్ని బిపిఎల్ హోల్డర్లు, ఒంటరి మహిళలు, డెస్టిట్యూట్స్, తక్కువ ఆదాయ కుటుంబాలు, క్రమమైన ఆరోగ్య సంరక్షణకు నోచుకోలేని వ్యక్తులు గుర్తింపు, ఆదాయ పత్రాలు (అవసరమైతే) మా కార్డు కు ఎలా ఎలా దరఖాస్తు చేయాలి మే 15%ష్ట్ర% - ఆగస్టు 15, 2025 మధ్య అన్ని మండలాలలో పంచాయతీ కార్యాలయం మా నమోదు కేంద్రాన్ని సందర్శించండి. తద్వారా అవసరమైన పత్రాలు (గుర్తింపు కార్డు,ఆదాయ ధ్రువీకరణ మొదలైనవి) తీసుకురావాలి. మా లక్ష్యం.. ఆర్థిక సమస్యల కారణంగా ఎవ్వరూ మౌలిక ఆరోగ్య సేవలకు, మరియు చట్టపరమైన సేవలు దూరంగా ఉండకూడదు అనే నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. మనమంతా కలిసి ఆరోగ్యవంతమైన, చట్టపరమైన సమానత్వమున్న సమాజాన్ని నిర్మించుకుందాం. మరిన్ని వివరాల కోసం: సంప్రదించండి: 7207024416/9581226703 ఇమెయిల్: gktrustnaam@gmail.com వెబ్‌సైట్: %www.gktrustnaam.org.




# ఉక్రెయిన్‌పై అణుబాంబుల అవసరం లేదు



ఉక్రెయిన్‌పై రష్యా అణ్వాయుధాల ప్రయోగానికి దిగుతుందనే వార్తలను రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ తోసిపుచ్చారు . జాతిని ఉద్దేశించి ఆదివారం ఆయన ప్రసార సాధనాల ద్వారా ప్రసంగించారు. ఉక్రెయిన్‌తో ఇప్పటి ఘర్షణల దశలో ఆ దేశంపై అణ్వాయుధాలతో విరుచుకుపడే ప్రశ్నే ఉత్పన్నం కాదని, ఇప్పటివరకూ ఈ విషయం ప్రస్తావనకు రాలేదు. ఇక ముందు కూడా రాదనే భావిస్తున్నట్లు వివరించారు. మరీ అతి అసాధారణ బలప్రయోగానికి దిగకుండానే ఉక్రెయిన్‌ను రష్యా దారికి తీసుకురాగలదు. అణ్వాయుధాల వరకూ తాము వెళ్లాల్సిన అవసరం ఉండదని, , అనవసరం అయిన చోట అతి వ్యవహారం అనుచితం అవుతుందన్నారు. గత నవంబర్‌లో రష్యా అధ్యక్షులు పుతిన్ దేశానికి సంబంధించిన అణ్వాయుధ వాడక కట్టుబాట్లకు తగు సవరణలు చేశారు. దేశాధ్యక్షులదే వీటిపై సర్వం సహాధికారం ఉండేలా నిర్థిష్టమైన నిబంధనలు అమలులోకి తెచ్చారు. ఈ క్రమంలో పుతిన్ క్షణంలో అయినా ఉక్రెయిన్‌పై అణ్వాయుధాల దాడికి పురమాయిస్తారనే విమర్శలు తలెత్తాయి.

# మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి సహోద్యోగుల ఆర్థిక సాయం




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఆకస్మికంగా మరణించిన తమ తోటి కానిస్టేబుల్‌బి కుటుంబానికి తమ వంతు బాధ్యతగా ఆర్థిక సాయాన్ని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ చేతుల మీదుగా అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ. ఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న 2013 బ్యాచ్ కు చెందిన బండారి కిరణ్ కుమార్, గత ఏడాది నవంబర్ 16 తారీఖున ఆకస్మికంగా మరణించాడు. దీనితో మరణించిన తమ మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలనే ఆలోచన మరణించిన కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన వరంగల్ కమిషనరేట్, ఆదిలాబాద్ జిల్లాకు, పోలీస్ కానిస్టేబుళ్ళతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సమకుర్చిన 2లక్షల87వేల రూపాయల్లో 2లక్షల 50వేల రూపాయలను రికరింగ్ డిపాజిట్ పత్రాలతో, ఇంటి అవసరాల నిమిత్తం 37వేల రూపాయల నగదును వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు అందజేశాసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మరణించి కానిస్టేబుల్ కుటుంబానికి సహోద్యోగులు తమవంతు కర్తవ్యవంగా ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషకరమైన విషయమని, బాధల్లో వున్న వ్యక్తులకు సాయం అందించడం ఓ బాధ్యతగా భావించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఆర్ఐ సింహాచలం శ్రీనివాస్ తో పాటు కానిస్టేబుళ్లు శివ, రాజు పాల్గొన్నారు.

# మియాపూర్ సమ్మర్ క్లాసులు నిర్వహించే కళాశాలల పర్మిషన్ రద్దు చేయాలి

**ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి గడ్డం నాగార్జున**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కన్వీనర్ ముత్తన్నగారి శ్రీకాంత్ అధ్యక్షతన తాంద్ర రామచంద్రయ్య భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్ డిఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ ప్రభుత్వా నియమ నిబంధనలు పాటించకుండా గ్రేట్ హైదరాబాదులో ఉన్నటువంటి కార్పొరేట్ కళాశాలలు సమ్మర్ క్లాసులు నిర్వహించడం సిగ్గుచేటు ఎన్నిసార్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారికి కంప్లైంట్ చేసిన పట్టించుకోక పోగా వారికి లోపాయికర ఒప్పందం చేసుకొని సపోర్ట్ చేస్తున్నటువంటి డిఐఈఓని తక్షణమే సస్పెండ్ చేసి సమ్మర్ క్లాసులు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మర్ క్లాసుల వల్ల విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురై చదువుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. సమ్మర్ హాలిడేస్ మానసికంగా ఉల్లాసంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేసవి సెలవులలో క్లాసులు నిర్వహించడం బాధాకర విషయం రాష్ట్రవ్యాప్తంగా సమ్మర్ క్లాసు నిర్వహిస్తున్న కళాశాలల పర్మిషన్ రద్దుచేసి తక్షణమే ఆ కళాశాల యాజమాన్యంపై చట్టరీత్య క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్, వేణు, ప్రశాంత్, పవన్, రాజేష్, సన్నీ, వంశీ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసుల హత్యఖండను నిలిపివేయాలి**

**కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి మావోయిస్టు పార్టీ నాయకులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు చేపట్టాలని ఈరోజు కాకతీయ యూనివర్సిటీలోనీ వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి యూనివర్సిటీ మొదటి గేటు వరకు శాంతిర్యాలి నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భారత్ బచావో నుండి విచ్చేసిన రిటైర్డ్ టీచర్ రాంబ్రహ్మం మాట్లాడుతూ మధ్యభారత దేశంలోని దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ నీ రద్దు చేసి ఆదివాసులపై జరుగుతున్న మరణహానాన్ని ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత పన్నెండు రోజులుగా ఆపరేషన్ కర్రె గుట్టల పేరుతో అక్కడ మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల సంయుక్త బలగల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుంబింగ్ నీ నిలిపివేసి బలగాలను వెంటనే వెనక్కి పంపాలని వారు కేంద్ర ప్రభుత్వానికి కోరారు. ఈ దేశ మూలవాసుల పైన పారా మిలిటరీ బాలగాలు యుద్ధం చేయడం తగదని దేశ సరిహద్దులో ఉండాల్సిన సైనికులు మధ్య భారత దేశంలో ఉన్న ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామికమని, మరో ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మావోయిస్టులు మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే ఫలు దాఫాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన, కేంద్ర ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం వెనుక బీజేపీ ప్రభుత్వం అడవులలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి కంపెనీలకు అప్పగించడానికి అడ్డంకిగా ఉన్న మావోయిస్టులను, ఆదివాసులను లేకుండా చేయాలనే కుట్రలో భాగంగానే ఈ ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని వారన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యు జిల్లా సెక్రటరీ మర్రి మహేష్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, భారత్ బచావో నుండి వెంగల్ రెడ్డి, రాంబ్రహ్మం, రాజా మహమ్మద్, సాదానందం, అరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మార్క శంకర్ నారాయణ లతో పాటు విద్యార్థి సంఘ నాయకులు ఉప్పుల శివ, మహేష్, శివ, రాజేష్, సన్నీ తదితరులు పాల్గొని మాట్లాడారు.





# దేశాభివృద్ధికి కృత్రిమ మేధా ఉపయోగపడాలి

**కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య కే. అశోక్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రామీణ భారత దేశ అబివృద్ధికి కృత్రిమ మేధా ఉపయోగపడాలి అని వరంగల్ కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య కే. అశోక్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్), వరంగల్ నిట్ సహకారం నిర్వహిస్తున్న వారం రోజుల ఆన్లైన్ కార్యశాల ఎఐ, మెషిన్ లెర్నింగ్, సెమీకండక్టర్ టెక్నాలజీలలో తాజా పరిశోధన ధోరణులు" శీర్షికతో మే 5 వ తేది నుంచి 16 వ తేది వరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ అధ్యక్షతన జరుగుతున్నా కార్యశాల ప్రారంభ సమావేశంలో డెవలప్మెంట్ అఫ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ ఐఓటి బేస్డ్ పోర్టబుల్ నీ జాయింట్ హెల్తకేర్ మానిటరింగ్ సిస్టం ఫర్ రూరల్ ఇండియా అనే అంశం పై కీలక ఉపన్యాసం చేసారు, వైబ్రోఆర్థ్రోగ్రఫీ (విఎజి), సిగ్నల్ విశ్లేషణ, ఎంపిరికల్ వేవ్‌లెట్ ట్రాన్స్‌ఫార్మ్ (ఈడబ్ల్యూటి) వంటి అధునాతన పద్ధతులను వివరించారు, కృత్రిమా మేధా ఆధారిత డయాగ్నస్టిక్స్ ద్వారా కీళ్ల సమస్యలను ముందస్తుగా గుర్తించడంలో కృత్రిమా మేధా సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. ఆచరణాత్మక సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ఏకీకృతం చేసే చిన్న, ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించడంలో విద్యార్థులను చురుకుగా మార్గనిర్దేశం చేయాలని ప్రొఫెసర్ రెడ్డి కార్యశాలలో పాల్గొన్న అధ్యాపకులను కోరారు. పరిశోధన, నూతన ఆవిష్కరణలకు ఈ కార్యశాల వేదిక కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులు గా ప్రొఫెసర్ శ్రీహరి రావు పత్రి, చీఫ్ ఇన్వెస్టిగేటర్, ఈఐసిటి అకాడమీ, ప్రొఫెసర్ ఎం. సాధానందం, డీన్, ఇంజినీరింగ్, టెక్నాలజీ విభాగం, డాక్టర్ వి. మహేందర్, పాఠ్య ప్రణాలిక అధ్యక్షులు, ఈసీఈ విభాగం పాల్గొనగా, సంయోజకులుగా డాక్టర్. ఏక్తా గోయల్, అసోసియేట్ ప్రొఫెసర్, నిట్ వరంగల్, డాక్టర్. ఎండి ఆసిమ్ ఇక్బాల్, అసోసియేట్ ప్రొఫెసర్ తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నాయకుడు పత్రిక రిపోర్టర్ గా చలామణి

**విధులు నిర్వహిస్తున్న లస్కర్ పై రిపోర్టర్ దాడీ**

**కాంగ్రెస్ పత్రిక విలేకరికి ఎమ్మెల్యే సహకరిస్తున్నారని ఆరోపణలు..**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలంలోని ఓ గ్రామంలో ఇరిగేషన్ డిపార్టెంట్లో లస్కర్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పిడిఎఫ్ పేపర్ లో విలేకరుగా పనిచేస్తున్న వ్యక్తి దాడి చేసినట్లు మండలంలో గుసగుసలాడుకుంటున్నారు. లస్కర్ గా విధులు నిర్వహిస్తున్న తన గ్రామంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఆ గ్రామంలో ఉన్నటువంటి వాగునుండి మట్టి తరలిస్తున్నారని సదరు పిడిఎఫ్ పత్రికలో పనిచేస్తున్న వ్యక్తి అధికారులకు సమాచారం ఇవ్వడంతో పై అధికారుల ఆదేశాల మేరకు లస్కర్ అక్కడికి వెళ్లి చూడగా మట్టి తరలించిన అన్న వాళ్ళు, మట్టి తరలించే వాహనాలు లేకపోవడంతో ఇట్టి విషయాన్ని తనపై అధికారులకు తెలిపి ఇంటికి తిరిగి వస్తుండగా సదరు పిడిఎఫ్ పత్రిక విలేకరి తనపై దాడి చేయగా పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తుంది. ఇట్టి దాడిపై ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడిని ఖండించినట్లు ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా చూడాలని వేడుకున్నట్లు తెలిస్తుంది.నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెడుకున్నట్లు నిందితుడిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు మండలంలో గుసగుస లాడుకుంటున్నారు.

# మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

**ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు**
**మే10నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు**
**చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు**
**అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,మే5(జై భీమ్ న్యూస్) :**

మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు- చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3000 మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు- తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్ తోపాటు- రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టు-దిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలన్నారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ- పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ఎంసీతో పాటు- హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు- గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు- వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరఫున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు- చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు- సిటీ-లోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు.

## రష్యాకు వెళ్లనున్న చైనా అధినేత జిన్‌పింగ్



బీజింగ్ : అంతర్జాతీయ స్థాయిలో అత్యంత కీలక పరిణామం చోటుచేసుకొంటోంది. చైనా అగ్రనేత జి జింపింగ్ ఈ నెల 7 వ తేదీ నుంచి 10 వ తేదీవరకూ రష్యాలో పర్యటిస్తారు. రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్‌తో పలు కీలక విషయాలపై చర్చిస్తారని రెండు దేశాల అధికారులు వేర్వేరుగా ఆదివారం తెలిపారు. మాస్కోలో జరిగే రష్యా విక్టరీ డే పరేడ్ లో చైనా అధినేత ముఖ్య అతిథిగా పాల్గొంటారు. అంతర్జాతీయ ,ప్రాంతీయ విషయాలు , ప్రత్యేకించి ఉక్రెయిన్ రష్యా యుద్ధం, అమెరికా టారిఫ్ బెదిరింపుల మధ్యలో ప్రపంచ అగ్రనేతల భేటీ జరుగుతుంది. గతంలో చైనా అధినేత జి బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు 2024 అక్టోబర్‌లో రష్యా వెళ్లారు. తరువాత ఆయన రష్యాకు వెళ్లడం ఇదే మొదటిసారి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠంపైకి వచ్చిన తరువాత చైనా నేత రష్యాలో పర్యటించేందుకు వెళ్లడం ఇదే తొలిసారి. పుతిన్‌తోచైనా అధినేత అత్యంత వ్యూహాత్మక సంప్రదింపులు జరుపుతారని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి తెలిపారు. రష్యా విజయోత్సవ సభకు ప్రపంచ నేతలు పలువురు హాజరు కానున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి కూడా ఆహ్వానం అందింది. అయితే ప్రధానికి బదులు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విక్టరీ డేకు వెళ్లుతారు. అయితే కవాతు ఉత్సవానికి ఆయన హాజరు కాబోరు. ఆయన బదులుగా రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ భారతదేశం తరఫున కార్యక్రమానికి హాజరవుతారని అధికారులు తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై అప్పటి సోవియట్ యూనియన్ విజయం సాధించిన సందర్భాన్ని విక్టరీ డేగా నిర్వహిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో పలు దేశాలపై , ప్రత్యేకించి చైనాపై ట్రంప్ సుంకాల కత్తి వేలాడుతోంది. ఇరు దేశాల మధ్య పరస్పరం విపరీత స్థాయిలో టారిఫ్‌లు విధింపు జరుగుతూ పోతోంది. దీనితో దిగజారుతున్న అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగ పరిణామాల మధ్య రష్యా చైనా మధ్య చర్చలు కీలక మైలురాయి అవుతాయని విశ్లేషిస్తున్నారు.

## వెంటనే జనగణన షెడ్యూలు ప్రకటించాలి

న్యూఢిల్లీ : పహల్గాంలో 26 మంది అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిని సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఈ దాడికి భద్రతా వైఫల్యమే కారణమని విమర్శించింది. హంతకులను శిక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. పాక్‌పై సైనిక చర్య విషయంలో ఆచితూచి వ్యవహరించాలని కోరింది. జనగణన షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేసింది. వక్ఫ్ చట్టం వచ్చిన తర్వాత మైనారిటీలపై దాడులు పెరిగాయని, ముస్లింల ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. గవర్నర్ల అధికారాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను తప్పుపట్టింది.మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా విధించిన సుంకాల విషయంలో భారత ప్రభుత్వం అనుసరి స్తున్న లొంగుబాటు వైఖరిని ఎండగట్టింది. వాణిజ్య చర్చల సందర్భంగా అమెరికా విధించే షరతులకు తలొగ్గవద్దని హితవు పలికింది. బీహార్ శాసనసభ ఎన్నికలకు సన్నాహకంగా మహాగట్‌బంధన్ భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరుపుతున్నామని తెలిపింది. సిపిఐ (ఎం) పొలిట్‌బ్యూరో శనివారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఆ వివరాలతో ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. 26 మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న పహల్గాం ఉగ్రదాడిని పొలిట్‌బ్యూరో ఖండించింది. మృతుల కుటుంబాలకు సంతాప సూచకంగా నిమిషం పాటు మౌనం పాటించింది.

## ఎసిబి వలలో రాజస్తాన్ ఎమ్మెల్యే



జైపూర్ : రాజస్తాన్‌లో ఒక సిట్టింగ్ ఎమ్మెల్యేను అవినీతి నిరోధక బ్యూరో (ఎసిబి) ఆదివారం అరెస్టు చేయడం సంచలనంగా మారింది. భారత్ ఆదివాసీ పార్టీ (బిఎపి) ఎమ్మెల్యే జైకృష్ణ పటేల్ జైపూర్‌లోని తన అధికార నివాసంలో ఒక మైనింగ్ యజమాని నుంచి రూ 20 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినట్లు ఎసిబి వెల్లడించింది. కరౌలి జిల్లాలోని తోడభీమ్ బ్లాక్‌లోని కొన్ని మైనింగ్ లీజులకు సంబంధించిన మూడు ప్రశ్నలను గత అసెంబ్లీ సమావేశాల్లో అడిగినందుకు మైనింగ్ యజమాని నుంచి ఎమ్మెల్యే మొత్తంగా రూ.10 కోట్లను డిమాండ్ చేశారు. బంస్వారా జిల్లాలోని బగిడోరా నియోజవర్గం నుంచి గత ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో పటేల్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ ఏప్రిల్‌లో మైనింగ్ యజమాని ఫిర్యాదు చేయడంతో అప్పటి నుంచి ఎమ్మెల్యే ఎసిబి నిఘాలో ఉన్నారు. ఆదివారం అరెస్టు చేసిన తరువాత ఈ వివరాలను ఎసిబి డైరెక్టర్ జనరల్ రవి ప్రకాష్ మెహర్డా విలేకరులకు వెల్లడించారు. 'చివరికి ఎమ్మెల్యేకు – గని యజమానికి రూ. 2 కోట్ల లంచానికి ఒప్పందం కుదిరింది. ఇప్పటికే రూ. 1 లక్ష చెల్లించారు' అని తెలిపారు. ఆదివారం మరో రూ.20 లక్షలను ఎసిబి మార్గదర్శకత్వంలో చెల్లించారు. అప్పటికే ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, స్పీకర్ వాసుదేవ్ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న ఎసిబి ఎమ్మెల్యే డబ్బును స్వీకరించినప్పుడు అరెస్టు చేసింది. ఎసిబి అధికారులను గుర్తించిన ఎమ్మెల్యే సన్నిహితుడు ఒకరు నగదుతో పారిపోయాడు. అతని కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. తమ వద్ద ఎమ్మెల్యే డబ్బు తీసుకున్నట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని రవి ప్రకాష్ మెహర్డా చెప్పారు. అరెస్టు తరువాత ఎమ్మెల్యేను ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించారు. బిఎపికి రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు.

## 15న పోచంపల్లి సందర్శించనున్న మిస్ పోటీదారులు

**భారీగా ఏర్పాట్లు చేసిన పర్యాటక శాఖ**

**హైదరాబాద్,మే5(జై భీమ్ న్యూస్) :**

హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ 2025 పోటీలు జరగబోతున్న సంగతి తెలిసిందే. అయితే ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ - 2025 గ్రూప్ -2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నట్లు పర్యాటక విభాగం అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామంగా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృతి, వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టైఅండ్-డై ప్రక్రియను పరిశీలిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు. అలాగే హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజిక-సాంస్కృతిక వారసత్వం అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ రాష్ట్ర గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ ఇంకా సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉండనుంది. దీనితో చేనేత వారసత్వాన్ని, మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది.

## నీట్ పరీక్ష రాసి...ర్యాంక్ రాదేమోనన్న భయం

**ఇంటికి వచ్చి ఉరేసుకుని యువతి ఆత్మహత్య**

**జగిత్యాల,మే5(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని చల్‌గల్ గ్రామానికి చెందిన జంగాపూజ(18) అనే విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. నీట్ పరీక్ష రాసిన ఆమె.. పేపర్ ను క్రాస్ చెక్ చేసుకున్న తర్వాత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రెండేళ్ల క్రితం రాసిన నీట్ పరీక్షలో ర్యాంకు రాకపోవడంతో రెండోసారి తాజాగా నీట్ పరీక్ష రాసింది. అయితే ఇంటికి వచ్చిన తర్వాత పేపర్ ను క్రాస్ చెక్ చేసుకుని ర్యాంకు రాదనే ఆందోళనలో పడింది. ఈ క్రమంలోనే ఆత్మహత్య చేసుకుంది. జగిత్యాల జిల్లాలోని రెండు కేంద్రాల్లో నిర్వహించిన నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. నాచుపల్లి జేఎన్టీయూ కేంద్రాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. అక్కడి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులు ఇబ్బందులు లేకుండా పరీక్ష రాసేలా చర్యలు తీసుకున్నట్లు- తెలిపారు. జిల్లాలోని ఒక సెంటర్‌లో 480, రెండో సెంటర్లో 278 మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. ఒక కేంద్రంలో 13 మంది, మరో కేంద్రంలో ఐదుగురు గైర్హాజరైనట్లు- వివరించారు. ఇకపోతే జేఎన్టీయూ పరీక్ష కేంద్రం తెలియక మూడు నిమిషాలు ఆలస్యంగా చేరుకున్న ఓ విద్యార్థిని పరీక్ష దూరమైంది. మల్లాపూర్ మండలం వీవీ.రావుపేటకు చెందిన సీహెచ్.నవ్యకు జేఎన్టీయూ కేంద్రం పడింది. దీంతో ఆమె కుటు-ంబ సభ్యులతో కలిసి బయల్దేరింది. ఇంజినీరింగ్ కళాశాల అడ్రస్‌పై అవగాహన లేక దిగువ కొండగట్టు- వరకు వెళ్లారు. పూర్తి అడ్రస్ తెలుసుకుని వెళ్లే సరికి మూడు నిమిషాలు ఆలస్యం కావడంతో అక్కడున్న సిబ్బంది లోపలికి అనుమతించలేదు. గతంలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్నా.. ఆశించిన ఫలితం రాలేదని, మరోసారి పరీక్షకు సన్నద్ధమైన రాయలేకపోయాయని ఆవేదనతో తిరిగి వెళ్లిపోయింది.

## ఎండబెట్టిన మొక్కజొన్న అగ్నికి ఆహుతి

**లబోదిబోమంటున్న అన్నదాతలు**

**వరంగల్,మే5(జై భీమ్ న్యూస్):**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మొగిలిచర్లలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎండబెట్టిన మక్క పంట అగ్నికి ఆహుతయ్యింది. గీసుకొండ నుంచి మొగిలిచెర్లకు వెళ్లే రహదారిపై విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో ఉన్న సుమారు 30 ఎకరాల మొక్కజొన్న చేను ఉంది. ఇటీవల రైతులు చేలల్లోని మొక్కజొన్న కంకులను ప్రధాన రహదారిపై ఎండలో ఆరబెట్టారు. రహదారిపై రైతులు 30 ఎకరాలకు సంబంధించిన మొక్కజొన్న కంకులను ఎండలో ఆరబెట్టారు. రాత్రి ఓ రైతు చేనులో మొక్కజొన్న చొప్పను కాల్చేందుకు నిప్పుపెట్టగా.. ప్రమాదవశాత్తు అది దావానలంలా వ్యాపించింది. కొన్ని క్షణాల్లోనే పక్కనే ఉన్న చేలకు మంటలు అంటు-కుని తీవ్రరూపం దాల్చాయి. భారీగా ఎగిసిపడిన అగ్నికీలలను ఆర్పేందుకు స్థానికులు యత్నించినా.. మంటలు అదుపులోకి రాలేదు. దీంతో వరంగల్ నుంచి రెండు ఫైరింజిన్లను రప్పించి మంటలను అదుపు చేశారు. తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## జమ్మూలో భద్రతా దళాలు అలర్ట్..

**ఐదు ఐఈడీలు స్వాధీనం**

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భద్రతా దళాలు అలర్ట్ అయ్యాయి. ఇటీవలె పంజాబ్ లోని అమృత్‌సర్‌లో ఇద్దరు గూఢచారులను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా జమ్మూకశ్మీర్ లోని జైళ్లపై ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని వార్తలు రావడంతో.. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. పూంఛ్ జిల్లాలో ఐదు ఐఈడీలను స్వాధీనం చేసుకున్నారు. ఉన్నత అధికారులు జైళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. సీఐఎస్ఎఫ్ బలగాలు పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. ఓవర్ గ్రౌండ్ వర్కర్లు, స్లీపర్ సెల్ సభ్యులు జైళ్లపై అటాక్ చేసే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో జైళ్ల భద్రతపై సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ సమీక్ష నిర్వహించారు. మరోవైపు పాక్ సైన్యం నియంత్రణ రేఖ వెంబడి మరోసారి కాల్పులకు పాల్పడింది. కుప్వారా, బారాముల్లా, పూంఛ్, రాజౌరీ, మెంధార్, నౌషేరా, సుందర్బానీ, అఖ్నూర్ ప్రాంతాల్లో పాక్ ఆర్మీ కాల్పులు జరిపింది. ఇండియన్ ఆర్మీ అప్రమత్తమై ఆ కాల్పులను తిప్పికొట్టింది.

## భారత నౌకలను నిషేధించిన పాకిస్థాన్

పహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. పాకిస్థాన్‌పై భారత్ తాజాగా విధించిన కఠిన ఆంక్షలకు ప్రతిగా ఇస్లామాబాద్ కూడా కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఓడరేవుల్లోకి భారత జెండా కలిగిన నౌకల (ఇండియన్ ఫ్లాగ్ క్యారియర్స్) ప్రవేశాన్ని నిషేధిస్తున్నట్లు పాకిస్థాన్ తాజాగా ప్రకటించింది. పహల్గామ్ దాడిలో పర్యాటకులు సహా 26 మంది మరణించిన ఘటన నేపథ్యంలో ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీనికి అనుగుణంగా జాతీయ భద్రత, ప్రజా విధానాలను దృష్టిలో ఉంచుకొని పాకిస్థాన్ నుంచి ప్రత్యక్షంగా గానీ, ఇతర దేశాల ద్వారా గానీ వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతిని తక్షణమే నిషేధిస్తున్నట్లు భారత్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2019 పుల్వామా దాడి తర్వాత పాక్ వస్తువులపై 200 శాతం దిగుమతి సుంకం విధించినప్పటికీ, తాజా నిర్ణయంతో పూర్తి నిషేధం అమల్లోకి వచ్చింది. దీంతో పాటు, పాకిస్థాన్ నౌకలు భారత ఓడరేవుల్లోకి ప్రవేశించడాన్ని నిషేధించిన భారత్.. తమ నౌకలు పాక్ ఓడరేవులకు వెళ్లడాన్ని కూడా నిషేధించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) తెలిపింది. ఇరు దేశాల మధ్య వాయు, భూ మార్గాల ద్వారా జరిగే మెయిల్, పార్సిళ్ల మార్పిడిని కూడా భారత్ నిలిపివేసింది.భారత్ ఈ చర్యలు ప్రకటించిన కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ స్పందించింది. తమ సముద్ర సార్వభౌమాధికారం, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ భద్రతను కాపాడుకునేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నామని పాకిస్థాన్ మారిటైమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పోర్ట్స్ అండ్ షిప్పింగ్ వింగ్ జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు పాకిస్థాన్ వార్తాపత్రిక 'డాన్' నివేదించింది. "భారత జెండా కలిగిన నౌకలు పాకిస్థానీ ఓడరేవులకు రావడాన్ని నిషేధిస్తున్నాం. అలాగే పాకిస్థాన్ జెండా కలిగిన నౌకలు భారత ఓడరేవులకు వెళ్లవు. ఏదైనా మినహాయింపు అవసరమైతే, కేసును బట్టి పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు డాన్ తెలిపింది.


# భారీగా తగ్గుతున్న బంగారం రేట్లు..!



ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులకు ప్రస్తుతం బంగారం అనేది రిస్క్ లేని పెట్టుబడి ఎంపికగా మారింది. పెరుగుతున్న అనిశ్చితితో పాటు ద్రవ్యోల్బణం భయాల నేపథ్యంలో బంగారంపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య బాగా పెరిగింది. ఒకానొక సమయంలో 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు చేరువైనా క్రమేపి తగ్గుతూ వస్తుంది. నిపుణులు బంగారం ధరలు భవిష్యత్‌లో కూడా తగ్గుతాయని వివరిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. ప్రపంచ మార్కెట్లో గత 10 రోజుల్లో బంగారం ఔన్సుకు 300 డాలర్ల వరకు తగ్గింది. అంటే ఔన్సుకు 3500 డాలర్ల నుంచి నుండి 3200 డాలర్లకు పడిపోయింది. బంగారం ధర తగ్గడానికి అమెరికా, చైనా ప్రధాన కారణాలుగా ఉన్నాయి. కార్మిక దినోత్సవం కారణంగా చైనాలో మే 5 వరకు సెలవులు ఉన్నాయి. దీని కారణంగా డిమాండ్ పడిపోయింది. దీంతో పాటు, అమెరికాలో సంతృప్తికరమైన ఉపాధి గణాంకాలు, అమెరికా-చైనా సుంకాల యుద్ధంలో సడలింపు సంకేతాలు, త్వరలో కొత్త ఒప్పందం కుదుర్చుకుంటుందనే ఆశల నేపథ్యంలో బంగారం ధరలను తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి సంకేతాలు కనిపిస్తున్నాయని, అందువల్ల పెద్ద క్షీణతకు అవకాశం లేదని మరికొంత మంది చెబుతున్నారు. బంగారం ధరలు తగ్గడానికి అనేక ప్రధాన కారణాలు ఉన్నాయి. ప్రపంచ వాణిజ్య చర్చలపై మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడటంతో ఈ వారం బంగారం ధరలు తగ్గాయి. భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా, చైనాలతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేవనెత్తారు. చైనాకు సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు అమెరికా సుంకాలపై చర్చలను తిరిగి ప్రారంభించిందని పేర్కొన్నాయి. ఇది కాకుండా చైనాలో సెలవుల వల్ల కూడా బంగారం ధరలు తగ్గాయని నిపుణులు చెబుతున్నారు. చైనాలో కార్మిక దినోత్సవ సెలవుల కారణంగా మే 1 నుంచి 5 వరకు మార్కెట్ మూసిశారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం వినియోగించే దేశం చైనా కాబట్టి ఈ కాలంలో డిమాండ్ తగ్గింది. అమెరికాలో ఉపాధి నివేదిక కూడా బంగారం ధరలపై ప్రభావం చూపింది. ఏప్రిల్‌లో అమెరికాలో 1.77 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించారని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ వారం బంగారం క్షీణత వార్తల్లో నిలిచినప్పటికీ బంగారానికి దీర్ఘకాలిక మద్దతు బాగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. దానిని బలపరిచే అనేక అంశాలు ఉన్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నేపథ్యంలో బంగారం ధరలు ఇంక తగ్గవని కొంత మంది నిపుణులు చెబుతున్నారు.

## క్రెడిట్ కార్డులు ఎక్కువగా ఎవరు వాడుతున్నారో తెలుసా?

ఒకవైపు క్రెడిట్ కార్డులు ఉపయోగించే యువత సంఖ్య పెరిగింది. మరోవైపు క్రెడిట్ కార్డుల ద్వారా గృహ రుణాలు తీసుకునే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.నేటి యువ తరం ఆర్థిక స్వేచ్ఛ మార్గంలో వేగంగా కదులుతోంది. అలాగే వారి కలలను త్వరగా నెరవేర్చుకుంటున్నారు. ఇందులో యువత తమ ఆదాయం కంటే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. దీనికోసం క్రెడిట్ కార్డులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 25 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత క్రెడిట్ కార్డులు, గృహ రుణాలు వంటి క్రెడిట్ ఉత్పత్తులను ఉపయోగించడంలో ఆసక్తి చూపుతున్నారని పైసాబజార్ ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ మార్పు వారి ఆర్థిక ఆలోచనలను ప్రతిబింబించడమే కాకుండా, రుణం సులభంగా లభిస్తుందని కూడా హైలైట్ చేస్తుంది. ఈ ధోరణి వెనుక గల కారణాలను, దాని ప్రభావాలను తెలుసుకుందాం. పైసాబజార్ అధ్యయనం ప్రకారం.. దీనిలో కోటి కంటే ఎక్కువ మంది కస్టమర్ల క్రెడిట్ నమూనాలను విశ్లేషించారు. 1990లలో జన్మించిన యువకులు 25 నుండి 28 సంవత్సరాల వయస్సులో క్రెడిట్ కార్డులు తీసుకోవడం ప్రారంభిస్తారు. 1960లో జన్మించిన వారిలాగే మునుపటి దశాబ్దాలలో వారు సగటున 47 సంవత్సరాల వయస్సులో వారి మొదటి క్రెడిట్ ఉత్పత్తిని కొనుగోలు చేశారు. నేటి యువత ఆన్‌లైన్ షాపింగ్, ప్రయాణం, భోజనం వంటి ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులను ఇష్టపడతారు. ఈ కార్డులు సౌకర్యాన్ని అందించడమే కాకుండా క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్లు, ప్రయాణ ప్రయోజనాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్‌లను కూడా అందిస్తాయి. ఉదాహరణకు, ఎణఖీజ, రాదీ× వంటి బ్యాంకులు యువతను ఆకర్షించడానికి తక్కువ వార్షిక రుసుములతో కార్డులను అందిస్తున్నాయి.




# 14 బిలియన్ డాలర్ల ఫోన్‌ల దిగుమతికి.. ఆపిల్ కీలక ప్రణాళిక!



జూన్ త్రైమాసికంలో ఆపిల్ తన ఐఫోన్లలో ఎక్కువ భాగాన్ని భారతీయ ఫ్యాక్టరీల నుండి అమెరికా మార్కెట్‌కు దిగుమతి చేసుకోవాలనే లక్ష్యంగా పెట్టుకున్నందున, భారతదేశంలోని ఫాక్స్‌కాన్, టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలు వి12, వి14 బిలియన్ల మధ్య విలువైన డిమాండ్‌ను తీర్చడానికి బాగా సన్నద్ధమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. భారతదేశంలో ఐఫోన్ ఉత్పత్తి విలువ పరంగా ఆపిల్ 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వి40 బిలియన్లకు చేరుకుంటుంది. దీని వలన కంపెనీ అమెరికాలో దాని డిమాండ్‌లో 80 శాతం తీర్చనుంది. అలాగే పెరుగుతున్న దేశీయ డిమాండ్‌లో 100 శాతం తీర్చగలదని భావిస్తున్నారు.అయితే జూన్ 2025 త్రైమాసికంలో (ఏప్రిల్ నుండి జూన్ 2025) అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లలో ఎక్కువ భాగం భారతదేశంలోనే తయారు అవుతాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ మే 2న ప్రకటించారు. కంపెనీ రెండవ త్రైమాసిక ఆదాయాల సమావేశంలో కుక్ మాట్లాడుతూ.. అమెరికా వెలుపల విక్రయించే చాలా ఆపిల్ ఉత్పత్తులకు చైనా ప్రాథమిక తయారీ స్థావరంగా ఉంటుందని పేర్కొన్నారు. 2026 నుండి అమెరికా మార్కెట్ కోసం ఆపిల్ తన ఐఫోన్ ఉత్పత్తి మొత్తాన్ని భారతదేశానికి మార్చాలని యోచిస్తోందని 'ఫైనాన్షియల్ టైమ్స్' నివేదిక పేర్కొన్న తర్వాత కుక్ వ్యాఖ్యలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.చైనా, వియత్నాం ఉత్పత్తులతో పోలిస్తే భారతదేశంలో తయారైన ఉత్పత్తులపై తక్కువ పరస్పర సుంకాలు ఉండటం వల్ల ఈ చర్యకు దారితీసిందని తెలుస్తోంది. అయితే, తన వ్యాఖ్యలు ప్రస్తుత త్రైమాసికానికే పరిమితం అని, భవిష్యత్ త్రైమాసికాలకు మార్గదర్శకత్వం అందించవని కుక్ నొక్కి చెప్పారు. ఈరోజు ఆపిల్‌కు వర్తించే ప్రస్తుత సుంకాలు ఉత్పత్తి మూల దేశంపై ఆధారపడి ఉంటాయి. జూన్ త్రైమాసికానికి ఖూలో విక్రయించే చాలా ఐఫోన్‌లు భారతదేశాన్ని వాటి మూల దేశంగా కలిగి ఉంటాయని, ఖూలో విక్రయించే దాదాపు అన్ని ఞఖుం, మీఞ, ౕాజూజూశ్రీవ ఔఞఘ్ష్ట, ౕాఅత్రీుశీఞం ఉత్పత్తులకు వియత్నాం మూల దేశంగా ఉంటుందని భావిస్తున్నామని కుక్ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఫోన్ ఉత్పత్తిలో చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. మొత్తం సరఫరాలో 76.6% వాటాను కలిగి ఉంది. వియత్నాం 9.9%, భారతదేశం 8.4%, దక్షిణ కొరియా 1.2 శాతం వాటాను అందిస్తున్నాయి. రాఢూ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్రకారం.. డిసెంబర్ 2024, ఫిబ్రవరి 2025 మధ్య భారతదేశం నుండి ఎగుమతి చేయబడిన ఐఫోన్లలో 81.9% ఖూ కి రవాణా అయ్యాయి. మార్చి 2025లో ఎగుమతుల్లో 219% పెరుగుదల తర్వాత ఆ సంఖ్య 97.6%కి పెరిగింది. బహుశా ఆపిల్ అంచనా వేసిన యూఎస్ టారిఫ్‌ల కంటే ముందుగానే ఎగుమతులను వేగవంతం చేయడం వల్ల కావచ్చు. గత సంవత్సరం గురించి మాట్లాడుకుంటే, ఆపిల్ భారతదేశంలో వి22 బిలియన్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 60 శాతం కంటే ఎక్కువ. దీని కారణంగా ఈ దశ చైనాను తయారీ కేంద్రంగా వదిలివేయాలనే ప్లాన్‌లో ఉంది. కానీ ఫెంటానిల్ సమస్యపై చైనాపై ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌ల వంటి ఉత్పత్తులకు ప్రత్యేక 20 శాతం సుంకం నుండి తాత్కాలిక మినహాయింపు ఇచ్చారు. కానీ ఇప్పుడు ఈ మినహాయింపు ముగిసింది. భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో ఆపిల్ వాటా 8 శాతం. మీడియా నివేదికల ప్రకారం, 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తుల అమ్మకాలు, ఎక్కువగా ఐఫోన్లు, దాదాపు వి8 బిలియన్లకు చేరుకున్నాయి.

## 3,300కుపైగా కంపెనీల పేర్లు తొలగింపు!




కంపెనీల చట్టం కింద నమోదైన కంపెనీల సంఖ్య తగ్గనుంది. ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు లేనందున తమ పేర్లు తొలగించాలని 3,300కు పైగా కంపెనీలు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రి త్వ శాఖకు దరఖాస్తు చేశాయి. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని వివిధ రాష్ట్రాల రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌ఓసీ) పత్రికల్లో నోటిఫికేషన్లు జారీ చేశాయి. కంపెనీల చట్టంలోని సెక్షన్ 248 (2) ప్రకారం ఏదైనా కంపెనీ నమోదైన ఏడాదిలోగా వ్యాపారం ప్రారంభించక పోయినా లేదా ఒక ఆర్థిక సంవత్సరం తర్వాత వరుసగా రెండేళ్ల పాటు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేయకపోయినా ఆ కంపెనీ తమ పేరును రికార్డుల నుంచి తొలగించమని కోరవచ్చు. అయితే అందుకు వాటాదారుల్లో 75 శాతం మంది ఆమోదం కావాలి. మహారాష్ట్ర నుంచే ఎక్కువ: తమ పేర్లను రికార్డుల నుంచి తొలగించమని మహారాష్ట్ర నుంచే ఎక్కువ కంపెనీలు కోరాయి. ఆ రాష్ట్రం నుంచి దీనికి సంబంధించి 700కు పైగా కంపెనీల నుంచి విజ్ఞప్తులు అందాయి. ఢిల్లీ (500o) కర్ణాటక (350o) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గుజరాత్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా రెండేసి వందల కంపెనీలు ఇందుకోసం విజ్ఞప్తి చేశాయి. ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో 28,52,449 కంపెనీలు నమోదై ఉండగా అందులో 18,50,932 కంపెనీలు మాత్రమే చురుగ్గా పని చేస్తున్నాయి.

## లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ట్రేడవుతున్నాయి. గడిచిన సెషన్‌తో పోలిస్తే సోమవారం లాభాల బాటపట్టాయి. అంతర్జాతీయ మార్కెట్ సానుకూలంగా ఉండటంతో లాభాలు ఊపందుకున్నాయి. ఈ రోజు ఉదయం 10 గంటల సమయానికి నిఫ్టీ 132 పాయింట్లు పెరిగి 24,478 కు చేరింది. సెన్సెక్స్ 391 పాయింట్లు బలంతో 80,891 వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో సానుకూల ధోరణులు, అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం మార్కెట్ సెంటిమెంట్‌కు దోహదపడుతుంది. ఇండియా-పాక్ ఉద్రిక్తతలను మార్కెట్ వర్గాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. దీంతోపాటు అమెరికా-చైనా ట్రేడ్‌వార్‌ను మార్కెట్లు గమనిస్తున్నాయి. తగ్గిన చమురు ధరలు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించి, ఆర్థిక వఅద్ధికి తోడ్పడుతున్నాయి. నిఫ్టీ సూచీలో అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్‌ఎం షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. కొటక్ మహీంద్రా, ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, లార్సెన్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. ఎలాంటి వార్తలూ లేకపోవడంతో ప్రామాణిక సూచీలు ఈ వారం స్థిరీకరణ దశలోకి వెళ్లవచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ఏ స్థాయి వరకూ వెళతాయన్న దానిపై స్పష్టత లేకపోవడంతో.. మార్కెట్లు ఒక శ్రేణికి పరిమితం కావొచ్చని వెల్లడించారు. మే 6-7 తేదీల్లో జరిగే అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపై మదుపర్లు దృష్టిపెట్టారు. అమెరికా డాలర్ ఇండెక్స్ 99.67 పాయింట్ల వద్దకు చేరింది. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 59.06 అమెరికన్ డాలర్ల వద్ద ఉంది. యూఎస్ 10 ఏళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.3 శాతానికి చేరాయి. అమెరికా మార్కెట్లు గడిచిన సెషన్‌లో గతంతో పోలిస్తే లాభాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ గత సెషన్‌తో పోలిస్తే 1.47 శాతం లాభపడింది. నాస్‌డాక్ 1.51 శాతం ఎగబాకింది.



## ఎపిలోని గోదావరి ఒడ్డున 'క్లబ్ మహీంద్రా' రిసార్ట్

ఎపిలోని గోదావరి నది ఒడ్డున పచ్చని కొబ్బరితోటలు, సుందరమైన బ్యాక్ వాటర్‌లతో చుట్టుకున్న 'క్లబ్ మహీంద్రా' రిసార్ట్ ప్రారంభమయ్యింది. ఈ రిసార్ట్‌లో 100 గదులు ఉన్నాయి. మొదటి దశలో 50 గదులు ప్రారంభమవుతాయి. మిగిలిన 50 గదులు ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం నాటికి ప్రారంభమవుతాయని సమాచారం. మహీంద్రా హాలిడేస్ అండ్ రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్ లో ప్రధాన బ్రాండ్ అయిన 'క్లబ్ మహీంద్రా' దాని పోర్ట్‌ఫోలియోలో మూడు కొత్త రిసార్ట్‌లను జోడించినట్లు ప్రకటించింది. బ్రాండ్ విస్తరణలో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోకి కూడా ప్రవేశించింది. అంతే కాకుండా.. బ్రాండ్ వియత్నాంలోని సైగాన్ ప్రాంతం.. అబుదాబిలో కూడా తన ఉనికిని బలోపేతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరిలోని దిండి ఆర్వీఆర్.. అద్భుతమైన నదీతీర రిట్రీట్ గంభీరమైన గోదావరి నది వెంబడి ఉంది. పచ్చని కొబ్బరి తోటలు, సుందరమైన బ్యాక్ వాటర్‌లతో చుట్టుముట్టబడిన ఈ రిసార్ట్, కుటుంబం, స్నేహితులతో కాలం గడపడానికి అనువైన ప్రదేశంగా ఉంది.

# ఉత్కంఠ పోరులో కెకెఆర్ విజయం

ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్తాన్ రాయల్స్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజంక్య రహానే బ్యాటింగ్ ఎంచుకున్నాడు. బ్యాటర్లందరూ తమ వంతు పాత్ర పోషించి పరుగులు చేయడంతో కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రత్యర్థి ముందు భారీ టార్గెట్ ఉంచింది. ఆండ్రూ రస్సెల్ (57) హాఫ్ సెంచరీ చేశాడు. ఓపెనర్ గుర్బాజ్ (35), కెప్టెన్ రహానే (30), రఘువంశీ (44) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్, యుధ్వీర్ సింగ్, తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ తీశారు. 207 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్ ఆరంభంలోనే కీలక వికెట్లు కోల్పోయింది. 71 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రియాన్ పరాగ్ (95) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించే ప్రయత్నం చేశాడు. అతడికి హెట్‌మెయర్ (29) సహకరించాడు. అయితే పరాగ్ అవుటైన తర్వాత కోల్‌కతా పట్టు బిగించింది. అయితే చివర్లో శుభమ్ దూబే (25) కేకేఆర్‌ను భయపెట్టాడు. బౌండరీలతో విరుచుకు పడ్డాడు. చివరి బంతికి మూడు పరుగులు చేయాల్సిన దశలో కేవలం సింగిల్ మాత్రమే చేశాడు. దీంతో ఆర్ఆర్ ఒక్క పరుగు తేడాతో ఓడిపోయింది. 20 ఓవర్లలో 205 పరుగులు మాత్రమే చేసింది. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ రెండేసి వికెట్లు తీశారు.






## SRHలో తగ్గని గాయాల బెడద..!

ఐపీఎల్ 2025 సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ జట్టు గాయాల వలన తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోంది. స్మరన్ రవిచంద్రన్ గాయంతో టోర్నీకి వీడ్కోలు పలకగా, అతని స్థానాన్ని భర్తీ చేయడానికి విదర్భ యువ ఆల్‌రౌండర్ హర్ష్ దుబేను తీసుకున్నారు. దుబే తొలి మ్యాచ్‌కి ముందు జట్టులో చేరి మంచి ప్రదర్శన ఇవ్వాలన్న ఆశలు ఉన్నాయి. ఎస్ఆర్‌హెచ్ ప్లేఆఫ్స్ అవకాశాలు గండిలో ఉన్న వేళ, ఈ మార్పు వారికి ఊరట కలిగించవచ్చని భావిస్తున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టుకు గాయాలు ప్రధాన సమస్యలుగా మారుతున్నాయి. తాజాగా, జట్టులోని కీలక ఆటగాడు స్మరన్ రవిచంద్రన్ గాయంతో టోర్నమెంట్ నుండి తప్పుకోగా, అతని స్థానాన్ని భర్తీ చేయడంలో ఎస్ఆర్‌హెచ్ కీలక నిర్ణయం తీసుకుంది. విదర్భకు చెందిన యువ ఆల్‌రౌండర్ హర్ష్ దుబేను జట్టులోకి తీసుకుంది. ఈ విషయాన్ని ఐపీఎల్ అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ అయిన ఎక్స్ (గతంలో ట్విట్టర్) ద్వారా ధృవీకరించారు. వాస్తవానికి రవిచంద్రన్ స్వయంగా ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా స్థానంలో జట్టులోకి వచ్చాడు, కాని మ్యాచ్ ఆడకముందే గాయంతో టోర్నీకి వీడ్కోలు చెప్పాడు. ఇక అతని స్థానాన్ని భర్తీ చేస్తూ ఎస్ఆర్‌హెచ్ రూ. 30 లక్షల ధరకు హర్ష్ దుబేపై సంతకం చేసింది. హర్ష్ దుబే ఒక ఎడమచేతి బ్యాట్స్‌మన్, ఎడమచేతి ఆఫ్ స్పిన్నర్. ఇప్పటివరకు 16 టీ20 మ్యాచ్‌లు ఆడి 19 పరుగులు చేయడం తోపాటు తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. అయితే అతని ప్రదర్శనను ప్రధానంగా ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో చూస్తే, 32 ఇన్నింగ్స్‌ల్లో 19.98 సగటుతో 97 వికెట్లు తీసి ఎనిమిది ఐదు వికెట్ల, రెండు పది వికెట్ల హౌల్ తో దూకుడు చూపించాడు. అతను విదర్భ తరఫున దేశీయ క్రికెట్ సర్క్యూట్‌లో ప్రధాన బౌలర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అలాగే అతని లిస్ట్-ఎ గణాంకాల ప్రకారం 20 మ్యాచ్‌ల్లో 4.67 ఎకానమీ రేట్‌తో 21 వికెట్లు తీశాడు, ఇది ఎస్ఆర్‌హెచ్‌కి విలువైన బలంగా మారే అవకాశాన్ని కలిగిస్తోంది. ఎస్ఆర్‌హెచ్ ప్రస్తుత ప్రదర్శనపై ఒకవేళ దృష్టి పెట్టితే, టోర్నమెంట్‌లో వారి ప్రయాణం ఆశించిన విధంగా సాగడం లేదు. పాట్ కమ్మిన్స్ నాయకత్వంలోని జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌ల్లో కేవలం మూడు విజయాలు మాత్రమే సాధించింది. ఐపీఎల్ 2016 ఛాంపియన్స్‌గా నిలిచిన ఈ జట్టు, 2025 సీజన్‌ను మొదటి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై ఘన విజయం సాధిస్తూ ఆరంభించినప్పటికీ, ఆ తర్వాత మ్యాచ్‌లలో విజయాలను నిలబెట్టుకోవడంలో విఫలమైంది. వరుస పరాజయాలతో వారు పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచారు. ఈ తరుణంలో హర్ష్ దుబే లాంటి యువ బౌలర్ జట్టులోకి చేరడం ఎస్ఆర్‌హెచ్‌కి కొంత ఊరట కలిగించే అంశమే అయినా, ప్లేఆఫ్స్ ఆశలు నిలిపే విషయానికి ఇది ఎంతమేరకు తోడ్పడుతుందో తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఎస్ఆర్‌హెచ్ టోర్నీలోని 55వ గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనున్న నేపథ్యంలో, ఆ మ్యాచ్ ఫలితం వారి భవిష్యత్తును నిర్ధారించనుంది.

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తు, కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి.ఒక రకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి.భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు – ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమయిన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశు వైద్యుడి దగ్గరికి తీసుకెళ్ళడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ, ముద్దు మురిపాలు పరిమితులు దాటరాదు. కానీ వాటితో మూతులు, ముక్కులు నాకించుకోవడం, అస్తమానం అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్నిచోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలుకోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే...మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్ట నష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతువులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం అవసరం, అనివార్యం.






## RR పరాజయం తరువాత

కుంగిపోయిన ద్రావిడ్ వీడియో వైరల్!

ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ కేవలం ఒక పరుగు తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోయింది. కెప్టెన్ రియాన్ పరాగ్ 95 పరుగులతో మెరిసినా, మిగిలిన ఆటగాళ్లు పూర్తిగా మద్దతివ్వకపోవడం ఓటమికి దారితీసింది. కోచ్ రాహుల్ ద్రవిడ్ తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు వరుసగా చోటుచేసుకుంటున్న నేపథ్యంలో, నిన్న ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టు కేవలం ఒక పరుగు తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో 207 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు మైదానంలో దిగిన రాయల్స్, కెప్టెన్ రియాన్ పరాగ్ అద్భుతమైన ప్రదర్శనతో 45 బంతుల్లో 95 పరుగులు చేసి, మ్యాచ్‌ను చివరి బంతి వరకు ఉత్కంఠభరితంగా మార్చాడు. అయితే చివరకు వారి స్కోరు 20 ఓవర్లలో 205/8కి పరిమితమై ఒక పరుగు తేడాతో పరాజయం చవిచూసింది.ఈ ఓటమి కారణంగా రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తీవ్ర నిరాశకు లోనయ్యాడు. మ్యాచ్ సమయంలో డగౌట్‌లో ఉండే ద్రవిడ్ ఎప్పటిలాగానే శాంతంగా కనిపించినా, చివరికి ఓటమి తాలూకు బాధను తట్టుకోలేకపోయాడు. మ్యాచ్ వివరాల్లోకి వెళితే, మొదట బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 20 ఓవర్లలో 206 పరుగులు చేసింది. ఈ స్కోరులో ఆండ్రీ రస్సెల్ 25 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఆరు సిక్సర్లతో అజేయంగా 57 పరుగులు చేయడం, రింకు సింగ్ చివర్లో ఆరు బంతుల్లో 19 పరుగులు చేయడం కీలక పాత్ర పోషించాయి. అలాగే అంగ్క్రిష్ రఘువంశీ 44, రహ్మనుల్లా గుర్బాజ్ 35 పరుగులు చేయడంతో కేకేఆర్ భారీ స్కోరును నమోదు చేయగలిగింది. ఛేజింగ్ లో రాజస్థాన్ రాయల్స్ మొదట్లో రెండు వికెట్లు త్వరగా కోల్పోయింది. ఆపై మిడిల్ ఓవర్లలో వరుసగా మూడు వికెట్లు పడిపోవడంతో దళం తీవ్ర ఒత్తిడిలో పడింది. కానీ కెప్టెన్ పరాగ్ ధైర్యంగా ఎదుర్కొంటూ అద్భుతంగా బాదాడు. ఒక దశలో అతను వరుసగా ఆరు సిక్సర్లు బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. చివర్లో హెట్మెయర్, జోఫ్రా ఆర్చర్, శుభమ్ దూబే వంటి బ్యాటర్లు కలిసి మ్యాచ్‌ను గెలిచే స్థితికి తీసుకొచ్చారు. అయితే, కేకేఆర్ బౌలర్లలో స్పిన్నర్లు మొయిన్ అలీ, వరుణ్ చక్రవర్తి, పేసర్లు హర్షిత్ రాణా, వైభవ్ అరోరా కట్టుదిట్టమైన బౌలింగ్‌తో రాయల్స్‌ను మ్యాచ్‌ను చేజార్చారు. ఈ ఓటమితో రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని కోల్పోయింది. ప్రస్తుతం వారు మూడే విజయాలతో, తొమ్మిది ఓటములతో ఉన్నారు. తమ తదుపరి మ్యాచ్‌ను చెన్నైలో మే 12న చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనున్నారు. ఈ మ్యాచ్ వారి గౌరవ రక్షణగా నిలవనుంది.

## షమీపై వేటు.. ఉనాద్కత్‌కు చోటు?

అనుకున్నంతగా రాణించలేకపోతున్న సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ లేకుండానే బరిలోకి దిగనున్నట్టు తెలుస్తోంది. ఢిల్లీతో మ్యాచ్‌లో షమీని పక్కన పెట్టేఅవకాశం ఉంది. అతని స్థానంలో జయదేవ్ ఉనాద్కత్‌ను జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నారు. ఉనాద్కత్ చేరికతో అదనపు బ్యాటర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా సన్‌రైజర్స్ మరింత బలం చేకూరనుంది. బరిలోకి దించవచ్చు. ఈ సీజన్లో షమీ 9 మ్యాచ్లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ఇతర బౌలర్లు కూడా గొప్ప ప్రదర్శన చేయకపోయినా.. అనుభవం కలిగిన షమీ వైఫల్యం జట్టుపై తీవ్ర ప్రభావం చూపింది. ఇంకా ప్లేఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉన్న నేపథ్యంలో.. బౌలింగ్ విభాగంలో ఈ మార్పు చేయనుంది. ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, జయదేవ్ ఉనాద్కత్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. జీషన్ అన్సారీస్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగనున్నాడు. అన్సారీ వైఫల్యం కూడా జట్టుకు దెబ్బతీసింది.



# ధర్మశాలలో దంచికొట్టిన పంజాబ్

యువ ఆటగాడు ప్రభ్‌సిమ్రన్ సింగ్(91) అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోవడంతో పంజాబ్ కింగ్స్ భారీ స్కోరు సాధించింది. ఫోర్లు, సిక్సర్లతో హోరెత్తించి లఖ్‌నవూ బౌలర్లను ఉతికి ఆరేశాడు. బ్యాటింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై బ్యాటర్లు చెలరేగడంతో లఖ్‌నవూ ముందు భారీ టార్గెట్ ఉంచింది. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్లు ఆదివారం తలబడ్డాయి. టాస్ గెలిచిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో పంజాబ్ టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. తొలి ఓవర్‌లోనే ప్రియాంశ్ ఆర్యను అవుట్ చేసి ఆకాశ్ సింగ్ షాకిచ్చాడు. అయితే ఆ తర్వాత లఖ్‌నవూ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (48 బంతుల్లో 91) తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతడికి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (45), జాస్ ఇంగ్లిస్ (30) సహకరించారు. చివర్లో శశాంక్ సింగ్ (33 నాటౌట్) కీలక పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది. లఖ్‌నవూ బౌలర్లలో ఆకాశ్ సింగ్, దిగ్వేష్ రాఠీ రెండేసి వికెట్లు తీశారు. ప్రిన్స్ యాదవ్ ఒక వికెట్ తీశాడు. 237 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన లఖ్‌నవూ 27 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ ఐదు బంతులు ఎదుర్కొని ఖాతాతెరవకుండానే వెనుదిరిగాడు. అర్షదీప్ వేసిన బంతిని గాలిలోకి లేపడంతో వధేరా క్యాచ్ అందుకున్నాడు. మూడో ఓవర్‌లో అర్షదీప్ లఖ్‌నవూకు మరోషాక్ ఇచ్చాడు. మార్‌క్రమ్(13)ని అవుట్ చేశాడు. నికోలస్ పూరన్(6)ను అర్షదీప్ ఎల్‌బిడబ్ల్యూగా అవుట్ చేశాడు. రిషభ్ పంత్ 18 పరుగులకే ఔటయ్యాడు. తొమ్మిది ఓవర్లకు 71/4. మిల్లర్(10), బదోని (17) పరుగులతో క్రీజులో ఉన్నారు.



# దుల్కర్ సల్మాన్ 40వ సినిమా ప్రారంభం



దుల్కర్ సల్మాన్ హీరోగా, నహాస్ హిదాయత్ దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మకమైన సినిమా 'ఐ యామ్ గేమ్' తిరువనంతపురంలో గ్రాండ్ పూజతో షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మానే తన స్వంత బ్యానర్ వేఫారర్ ఫిలమ్స్‌పై నిర్మిస్తున్నారు. పూజ కార్యక్రమానికి ప్రధాన తారాగణం హాజరయ్యారు. అందులో ప్రముఖ నటులు యాంటోని వర్గీస్, తమిళ దర్శక-నటుడు మిస్కిన్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి కథను సజీర్ బాబు, ఇస్మాయిల్ అబుబక్కర్, బిలాల్ మొయిదు అందించారు. డైలాగ్ రైటర్స్ గా ఆధర్ష్ సుకుమారన్, షహబాస్ రషీద్ పని చేస్తున్నారు. ఇది దుల్కర్ సల్మాన్‌కు 40వ చిత్రం కావడం విశేషం, అలాగే నహాస్ హిదాయత్ బ్లాక్‌బస్టర్ 'ఆర్‌డిఎక్స్' తర్వాత దర్శకత్వం వహిస్తున్న ప్రాజెక్ట్ కావడం మరో హైలెట్. తిరువనంతపురంలో చిత్రీకరణ మొదటి షెడ్యూల్ కొనసాగుతోంది. ఇది దుల్కర్ ఇప్పటి వరకు చేసిన మలయాళ చిత్రాలలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది. ఇందులో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నాయి.

# ఐఫీస్ట్ లా 'జింగ్ చా..'



పాన్ ఇండియా స్థాయిలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ల్లో 'థగ్ లైఫ్' ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇండియన్ సినిమాలో రెండు పవర్ హౌసెస్ ఉలగనాయగన్ కమల్ హాసన్, విజనరీ డైరెక్టర్ మణిరత్నం మూడున్నర దశాబ్దాల తరువాత ఈ సినిమాతో మళ్లీ కలసి రావడం విశేషం. వీరి కాంబినేషన్ లో వచ్చిన లెజెండరీ మూవీ నాయకుడు భారత చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. అందుకే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. మాఫియా గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే ఈ కథలో ఇంటెన్స్ డ్రామా, ఎమోషన్స్ తో నిండిన కథనాన్ని 'థగ్ లైఫ్' అందించబోతోంది. ఈ ఉత్సాహానికి మరింత ఊపునిచ్చే అంశం హీరో సింబు కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రంలో త్రిషా కృష్ణన్, సాన్యా మల్హోత్రా, అశోక్ సెల్వన్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రంలోని ఫస్ట్ సాంగ్ 'జింగుచా' వెడ్డింగ్ యాంథమ్‌గా అదరగొట్టింది. రెహమాన్ తన ప్రత్యేక శైలిలో ఆధునిక బాణీలతో ఈ పాటను అద్భుతంగా మలిచారు. మంగ్లీ, శ్రీకృష్ణ, ఆశిమా మహాజన్, వైశాలి సామంత్ ఫ్లజెంట్ వోకల్స్ తో పాటకు ప్రాణం పోశారు. అనంత శ్రీరామ్ రాసిన లిరిక్స్ పాటకి పండుగ వాతావరణాన్ని ఇచ్చాయి. ఇది శబ్దాల, నృత్యాల, సాంస్కృతిక ఉత్సవంగా నిలుస్తోంది. సాంగ్ విజువల్‌గా ఐఫీస్ట్‌లా వుంది. కమల్ హాసన్ తన ప్రజెన్స్‌తో కట్టిపడేశారు, సాన్యా మల్హోత్రా ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో అద్భుతంగా మెప్పించింది. సింబు, త్రిష, ఇతర నటులు కూడా పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. ఈ సినిమాను కమల్ హాసన్, మణిరత్నం, ఆర్ మహేంద్రన్, శివ ఆనంద్ కలిసి రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. ఉదయనిధి స్టాలిన్ రెడ్ జైయింట్ మూవీస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. శ్రేష్ఠ్ మూవీస్ (ఎన్ సుధాకర్ రెడ్డి) ద్వారా ఈ సినిమా తెలుగులో గ్రాండ్‌గా విడుదలవుతుంది. సినిమా జూన్ 5న విడుదల కానుంది.

# ఎఫ్1 వీకెండ్ మియామిలో రానా సందడి



మియామి ఎఫ్1 వీకెండ్ ఈసారి ఒక దేశీ ట్విస్ట్ తో మరింత సంచలనం రేపింది. ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, తన లోకా లోకా టకీలా టీంతో కలిసి నగరంలోని అత్యంత ఎక్స్‌క్లూజివ్ పార్టీల్లో సందడి చేస్తూ కనిపించారు. హాలీవుడ్ గ్లామర్, హిప్‌హాప్ స్టార్‌లు, ఇండియన్ స్టైల్ లో ఈ వేడుకలో 50 సెంట్స్, ఫ్లో రిడా, ఆస్కార్ విజేత క్యూబా గూడింగ్ జూనియర్‌లు రానా, అతని టీంతో కలిసి సందడి చేశారు. ఈ జోష్ మియామి నగరమంతా చర్చగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా తన విజన్‌కి పేరుపొందిన రానా, ఈ వేడుకలో తన భాగస్వాములు అయిన ఇండియన్ మ్యూజిక్ స్టార్ అనిరుధ్, సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్ శ్రీ హర్ష వడ్లమూడితో కలిసి తమ ప్రీమియమ్ టకీలా బ్రాండ్ అయిన లోకా లోకాను ప్రమోట్ చేస్తున్నారు. ఎఫ్1 మియామి గ్రాండ్ ప్రిక్స్‌కు ప్రపంచం నలుమూలల నుండి సెలబ్రిటీలు, రేసింగ్ స్టార్లు వచ్చి చేరగా, లోకా లోకా పార్టీ హై-ప్రొఫైల్ నెట్‌వర్కింగ్ కి స్టేజ్ గా నిలిచింది. ఫొటోలు, వీడియోల్లో రానా లైట్ మూడ్‌లో కనిపించగా, క్యూబా గూడింగ్ జూనియర్‌తో నవ్వులు పంచుకున్నారు, అలాగే 50 సెంట్స్‌తో బ్యాక్‌స్టేజ్‌లో కలిసాడు - ఇంతలో 50 సెంట్స్ తన డ్రగ్ పెర్ఫార్మెన్స్‌తో సందడిని మరింత పెంచాడు. ఇది ఇండియన్ ట్యాలెంట్, అమెరికన్ స్టైలుతో కలసిన ఒక స్టైలిష్ కలయికగా మారింది.

# 'సింగిల్' ఫన్ రైడ్‌లా ఉంటుంది

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్ బ్యానర్‌లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ 'సింగిల్'తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిలమ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఇవానా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమా కథ చాలా నచ్చింది. ఇందులో శ్రీ విష్ణు. వెన్నెల కిషోర్, కేతిక ఇలా చాలా అద్భుతమైనటువంటి నటులు ఉన్నారు. గీత ఆర్ట్ లాంటి గొప్ప సంస్థ ఉంది. నేను తెలుగులోకి రావడానికి ఇదే సరైన సినిమా అనిపించింది. -ఇందులో హరిణి అనే పాత్రలో కనిపిస్తాను. తను డాన్సర్. తన క్యారెక్టర్ లో చాలా ఎమోషన్ ఉంటుంది. కుటుంబ బంధాలు ఉంటాయి. తాను ఎవరినైనా ఇష్టపడితే వాళ్లకోసం ఏదైనా చేయడానికి సిద్ధపడుతుంది. ఈ పాత్రలో చాలా ఎంజాయ్ చేశాను. - ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకోవడానికి చాలా ప్రయత్నించాను. -శ్రీ విష్ణు తెలుగుని చాలా స్పీడ్ గా మాట్లాడుతారు. ఆయన మాట్లాడుతున్నప్పుడు నాకు మొదట్లో అర్థమయ్యేది కాదు. తర్వాత మెల్లమెల్లగా అలవాటు పడ్డాను. -ఇది చాలా ఫన్ మూవీ. ఫ్యామిలీ అందరితో కలిసి థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేయొచ్చు.





# శుభం దర్శకుడి కాన్ఫిడెన్స్ వేరే లెవల్

మే 9 విడుదల కాబోతున్న సినిమాల్లో సమంత నిర్మించిన శుభం ఉంది. ప్రొడ్యూసర్ గా వ్యవహరించడమే కాదు ఒక క్యామియో కూడా చేసింది. నెట్ ఫ్లిక్స్ లో వచ్చిన సినిమాబండితో పేరు తెచ్చుకున్న ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించగా అంతా కొత్త క్యాస్టింగ్ లో తక్కువ బడ్జెట్ లో నిర్మించారు. ఇవాళ జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ప్రవీణ్ స్టేట్ మెంట్లు చూసి మీడియా సైతం ఆశ్చర్యపోయింది. ఎవరైనా తమ చిత్రం రిలీజ్ కు ముందు గొప్పలు చెప్పుకోవడం సహజం. దానికి చిన్నా పెద్దా తేడా ఉండదు. వర్కౌట్ అయితే ఒకే. కాకపోతే కొన్నిసార్లు అవి మరీ ఓవర్ కాన్ఫిడెంట్ గా అనిపిస్తేనే ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రవీణ్ మాట్లాడుతూ ఇప్పటిదాకా తెలుగు ఇలాంటి కంటెంట్ రాలేదని, చూసిన ప్రతి ఒక్కరు ఖచ్చితంగా కన్నీళ్లు పెట్టుకుంటారని, అప్పట్లో జంబలకిడిపంబ చూశామని, కానీ ఇలాంటి హారర్ కామెడీని తెలుగు ప్రేక్షకులు మొదటిసారి అనుభూతి చెందుతారని పెద్ద ప్రామిస్ చేసేశాడు. అంతే కాదు శుభం మార్నింగ్ షో చూసేవాళ్ళు చాలా లక్కీ అని, తర్వాత టాక్ స్ప్రెడ్ అయిపోయి శని ఆదివారాలు అందరూ ఏందిరా ఈ సినిమాని మాట్లాడుకుంటారని, వైజాగ్ గడ్డ మీద ప్రమాణం చేస్తున్నానని బాగా ఎగ్జైట్ అయిపోయాడు. ఇదంతా చూస్తున్న సమంత మొహంలో ఆశ్చర్యం, ఆనందం రెండూ కనిపించాయి. శుభం బ్లాక్ బస్టర్ అయితే ఇదే స్పీచ్ కు విలువ పెరుగుతుంది. లేదంటే కేవలం వైరల్ కావాలనే ఉద్దేశంతోనే ఇలా మాట్లాడాడనే క్లారిటీ వస్తుంది. ఏది తేలాలన్నా ఇంకో అయిదు రోజులు ఆగాల్సిందే. హిట్ 3 ది థర్డ్ కేస్ దూకుడు వీక్ డేస్ లో తగ్గే సూచనలు ఉండటంతో శ్రీవిష్ణు సింగిల్ తో పాటు సమంతా శుభంకు మంచి ఛాన్స్ దక్కనుంది. పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాన్ని థియేటర్లకు వచ్చేలా చేయొచ్చు. మజిలీ, రంగస్థలంలాగే శుభం ఈవెంట్ కూడా విశాఖపట్నంలో జరుగుతోంది కాబట్టి మరోసారి తనకు బ్లాక్ బస్టర్ ఇస్తారనే నమ్మకాన్ని స్టేజి మీద సమంతా వ్యక్తం చేయడం కొసమెరుపు.

# మోహన్ లాల్ స్ట్రాటజీ సూపర్

మలయాళ ఇండస్ట్రీ బాక్సాఫీస్ లెక్కల్ని ఎప్పటికప్పుడు సవరిస్తూ ఉండే హీరో.. మోహన్ లాల్. ఆ ఇండస్ట్రీలో కలెక్షన్ల రికార్డుల్లో చాలా వరకు మోహన్ లాల్ పేరిటే ఉంటాయి. మాలీవుడ్‌కు తొలి 50 కోట్ల, 100 కోట్ల, 300 కోట్ల మైలురాయిలను పరిచయం చేసింది ఆయనే. దృశ్యం, పులి మురుగన్, ఎంపురాన్ చిత్రాలు వరుసగా ఈ ఘనతలు సాధించాయి. కేవలం నెల వ్యవధిలో రెండుసార్లు వంద కోట్ల కలెక్షన్లను దాటిన తొలి ఇండియన్ హీరోగానూ ఆయన రికార్డు నెలకొల్పారు. మార్చి నెలాఖర్లో వచ్చిన 'ఎంపురాన్' ఏకంగా రూ.300 కోట్ల వసూళ్లు సాధించింది. ఇంకో నెల రోజులకే ఆయన్నుంచి రిలీజైన 'తుడరుమ్' రూ.150 కోట్ల మార్కు దిశగా దూసుకెళ్తోంది. ఈ రెండు చిత్రాల విషయంలో మోహన్ లాల్ అనుసరించిన స్ట్రాటజీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'ఎంపురాన్' మూవీ 'లూసిఫర్'కు సీక్వెల్ కావడం.. పృథ్వీరాజ్ సుకుమారన్ డైరెక్ట్ చేయడం.. భారీ బడ్జెట్ పెట్టడంతో మంచి హైప్ వచ్చింది. ఆ హైప్‌ను ఇంకా పెంచేలా సినిమాను బాగా ప్రమోట్ చేసింది మోహన్ లాల్ అండ్ టీం. రిలీజ్ కూడా భారీగా చేశారు. సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చినా సరే.. ఓపెనింగ్స్ భారీగా రావడంతో సినిమా ఈజీగా బ్రేక్ ఈవెన్ దాటేసింది. డివైడ్ టాక్‌ను తట్టుకుని రూ.300 కోట్ల మైలురాయిని అందుకుంది. ఐతే 'ఎంపురాన్' థియేట్రికల్ రన్ ముగుస్తున్న సమయంలోనే 'తుడరుమ్'ను రిలీజ్ చేసేశారు. ఐతే 'ఎంపురాన్'లా ఇది ఆడంబరమైన సినిమా కాదు. దీనికి పెద్దగా పబ్లిసిటీ కూడా లేదు. మోహన్ లాల్ సహా అందరూ ఈ సినిమాను లైట్ తీసుకున్నట్లుగా కనిపించారు. కానీ కంటెంట్ మీద వారికి పూర్తి భరోసా ఉందని.. ఆ కంటెంటే సినిమాను జనాల్లోకి తీసుకెళ్తుందని బలంగా నమ్మినట్లున్నారు. వాళ్ల నమ్మకమే నిజమై 'తుడరుమ్' బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేస్తోంది. జీరో ఎక్స్‌పెక్టేషన్స్‌తో వచ్చిన ఈ చిత్రం.. అదిరిపోయే టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ దగ్గర బలంగా సాగుతోంది. రెండో వీకెండ్లో కూడా సినిమాకు హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. కేరళలో ఈ సినిమాకు అదిరిపోయే వసూళ్లు వస్తున్నాయి. ఓవర్సీస్‌లో కూడా దుమ్ముదులుపుతోంది 'తుడరుమ్'. ఫుల్ రన్లో ఈ చిత్రం రూ.200 కోట్ల మార్కునూ దాటే అవకాశముంది.

